# సిఎం సహాయ నిధి పేదలకు వరం

**మంత్రి హరీష్‌రావు**

**సిద్దిపేట రూరల్, ప్రభాతవార్త ప్రతినిధి :** సిఎం సహాయ నిధి పేదలకు వరంలాంటిదని మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట రూరల్ మండల ం పుల్లూరు గ్రామానికి చెందిన రామగల్ల రజిత ప్రమాదానికి గురై నిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. వైద్యం కోసం ఆర్థికంగా ఇబ్బంది పడతున్న రజిత విషయం తెలుసుకున్న సర్పంచ్ నరేష్ గౌడ్ విషయాన్ని మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకెళ్లారు. వెం టనే మంత్రి హరీష్‌రావు సిఎం సహాయ నిధి నుంచి రూ. లక్ష ఎల్‌ఓసీని మంజూరు చేయించి రజిత అరోగ్యానికి అండగా నిలిచారు. రజితకు ఎలాంటి అవసరం ఉన్న అండగా ఉంటానని మంత్రి భరోసా ఇచ్చారు. ఈ మేరకు హైదరా బాద్‌లోని మంత్రి నివాసంలో లక్ష ఎల్‌ఓసీ మంజూరు పత్రాన్ని గ్రామ సర్పంచ్ అధ్వర్యంలో కుటుంబ సభ్యులకు అందించారు.




# ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**శివ్వంపేట, అక్టోబర్26 ప్రభాతవార్త:** వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన శివ్వంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్ఐ రవికాంత్‌రావు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రమైన శివ్వంపేటకు చెందిన మంగోలి నర్సింలు (36) తనకు ఇంకా వివాహం కాలేదని మద్యానికి బానిసయ్యాడని తెలిపారు. గతంలో ఒక సారి ఉరి వేసుకోవడానికి ప్రయత్నిస్తే పెద్దమనుషులు మందలించారని అన్నారు. బుధవారం ఉదయం మద్యం సేవించి ఇంట్లో ఎవరూ లేని సమయంలో దూలానికి ఉరి వేసుకొని మృతి చెందాడు. విషయం స్థానికులు పోలీసులకు తెలపడంతో వారు అక్కడికి చేరుకొని వివరాలు తెలుసుకున్నారు. జీవితంపై విరక్తితో తన కొడుకు మృతి చెందాడని తల్లి మంగోలి సత్యమ్మ శివ్వంపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు స్థానిక ఎస్ఐ రవికాంత్‌రావు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న టిపిసిసి సభ్యులు సంజీవరెడ్డి

# భారత్ జోడో యాత్రకు తరలివెళదాం

**టిపిసిసి సభ్యులు పి సంజీవరెడ్డి**

**నాగల్‌గిద్ద, అక్టోబరు 26, ప్రభాతవార్త:** రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న భారత్ జోడ యాత్రకు మండలంలోని ఆయా గ్రామాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని యాత్రను జయవంతం చేయాలని టిపిసిసి సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సూచించారు. బుధవారం మండల కేంద్రమైన నాగల్‌గిద్దలో మండల పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంజీవరెడ్డి సభను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త,నాయకుడు తమ తమ గ్రామాల నుంచి కార్మికులు, రైతులు జోడో యాత్రలో పాల్గొనేలా చొరవ తీసుకోవాలన్నారు. జోడ యాత్రలో పెద్ద సంఖ్యలో పాల్గొని యాత్రను జయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజిరెడ్డి, సొసైటీ చైర్మన్ శ్రీకాంత్, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, నాయకులు విఠల్‌రావు, అనిల్ పాటిల్, మనోహర్ పాటిల్, సంజు పాటిల్, దేవరెడ్డి, సచిన్ పాటల్, శ్రీకాంత్, పొందులాల్ బసంత్‌రావు పాటిల్, నారాయణ జాదవ్, శివకుమార్ పాటిల్, అశోక్, అనిత గుండేరావు పాటిల్, కల్లప్ప, సంగారెడ్డి, అశోక్, రాంశెట్టి, మాణిక్‌రెడ్డి, బస్వరాజ్ పాల్గొన్నారు.

### భారత్ జోడో యాత్రను జయవంతం చేయాలి

**మనూర్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న భారత్ జోడో యాత్రను జయవంతం చేయాల్సిన అవసరం ప్రతి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై ఉందని టిపిసిసి సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. మండల కేంద్రమైన మనూర్‌లో బుధవారం పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంజీవరెడ్డి కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు జోడో యాత్రకు రైతులు, కార్మికులు పాల్గొనేలా చొరవ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజిరెడ్డి, ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, నాయకులు సిద్దరెడ్డి, దొంది పాటిల్, విఠల్‌రావు, బ్రహ్మానందరెడ్డి, ముకుంద్‌రెడ్డి, సంగారెడ్డి, శివగొండ, అమృత్, మషుపటేల్, రాజ్, మోహన్‌రెడ్డి, విష్ణురెడ్డి, నర్సింలు, దత్తు, లక్ష్మారెడ్డి, రమేష్, గోపాల్‌రెడ్డి, అశోక్ పాటిల్, సంజీవరెడ్డి, పాషా, విజయ్‌కుమార్, లింగప్ప, మతిన్ పటేల్, వెంకట్‌రెడ్డి, రమేష్, రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.

# శభాష్‌పల్లిలో కార్డన్‌సెర్చ్

**- ఐదు ద్విచక్రవాహనాలు సీజ్ : తూప్రాన్ సీఐ శ్రీధర్**

**శివ్వంపేట, అక్టోబరు 26, ప్రభాతవార్త:** గ్రామాలలో ఎవరైనాసరే చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే ఉపేక్షించేదిలేదని తూప్రాన్ సీఐ శ్రీధర్ అన్నారు. మండల పరిధిలోని శభాష్‌పల్లి గ్రామంలో ఎస్పీ రోహిణి ప్రియదర్శిని ఆదేశాల మేరకు తూప్రాన్ సీఐ శ్రీధర్,స్థానిక ఎస్ఐ రవికాంత్‌రావుల ఆధ్వర్యంలో బుధవారం తెల్లవారుజామున కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. గ్రామంలోని ఇంటింటికి వెళ్లి అనుమానిత వ్యక్తుల కోసం సోదాలు చేయడంతో పాటు టూవీలర్ వాహనాలు తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేని ఐదు బైకులను సీజ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోకి అనుమానిత వ్యక్తులు వస్తే డయల్ 100కు కాల్ చేయాలన్నారు. నేరాల నియంత్రణ, ప్రజల శాంతిభద్రత కోసం పోలీసు వ్యవస్థ అనుక్షణం పనిచేస్తుందని మీ రక్షణే మా కర్తవ్యం అన్నారు. వాహనాలు నడిపే ప్రతీ ఒక్కరు హెల్మెట్ తప్పకుండా పెట్టుకోవడంతోపాటు వాహనపత్రాలు కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని తెలిపారు. ప్రజలపట్ల, మహిళల పట్ల అమర్యాదగా ప్రవర్తించినా, బహిరంగంగా మద్యపానం సేవించినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామంలో సీసీకెమెరాల ప్రాముఖ్యతను వివరించగా గ్రామ పెద్దలు, పలువురు ముందుకువచ్చి రూ.లక్షా 30వేల నగదు జమచేయడంపై పోలీసులు అభినందించారు. ఈ కార్యక్రమంలో నలుగురు ఎస్సైలు ఒక ఏఎస్సై, నలుగురు హెడ్ కానిస్టేబుల్స్, 26 మంది కానిస్టేబుల్స్, ఇద్దరు హోంగార్డులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఓపెన్ హౌజ్



విద్యార్థులకు ఓపెన్ హౌజ్ నిర్వహిస్తున్న డిఎస్‌పి రఘు

**జహీరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకుని బుధవారం పట్టణంలోఇన పోలీసు ఠాణాలో విద్యార్థులకు ఓపెన్ హౌజ్ నిర్వహించారు. ఠాణాకు చేరుకున్న విద్యార్థులకు డిఎస్‌పి రఘు ఆధ్వర్యంలో ఓపెన్ హౌజ్‌పై అవగాహన కల్పించారు. విద్యార్థులకు పోలీస్ మాన్యువల్ చట్టాలపై అవగాహన కల్పించారు. విధి నిర్వాహణ భాగంగా అనేక మంది పోలీసులు విద్రోహ శక్తుల చేతుల్లో తమ నిండు ప్రాణాలను పోగొట్టుకున్నారని విచారం వ్యక్తం చేశారు. ఠాణాలోని ఆయుదాలపై విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పట్టణ సిఐ తోట భూపతి,ఎస్ఐ కే శ్రీకాంత్,పోలీసు సిబ్బంది, పట్టణంలోని బ్రిలియంట్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన కార్తీక మాసం పూజలు

**-హనుమాన్ ఆలయంలో నెలరోజులు రుద్రాబిషేకం**

**న్యాల్‌కల్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** మండలంలోని హద్నూర్ గ్రామంలోని హనుమాన్ ఆలయంలో కొలువున్న పరమ శివుడికి కార్తీక మాసంలో రుద్రాబిషేకం పూజా కార్యక్రమాలు బుధవారం నుంచి ప్రారంభం అయ్యాయి. గ్రామంలోని ఆలయంలో కార్తీక మా సంలో నిత్యం ఉదయం 6 గంటలకు రుద్రాభిషేక పూజా కార్యక్ర మాలు నిర్వహించడం గ్రామంలో ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా గ్రామానికి చెందిన భక్తులు నిత్యం ఒక కుటుంబ సభ్యులు ఆలయంలో రుద్రాభిషేకం పూజలు చేస్తూ ఉంటారు. కార్యక్రమంలో భాగంగా కార్తీక మాసం మొదటి రోజైన బుధవారం గ్రామ సర్పంచ్, హనుమాన్ ఆలయ కమిటి గౌరవ అధ్యక్షులు మా తంశెట్టి వీరమణి రాజ్‌కుమార్ తన కుటుంబ సభ్యులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఆలయ అర్చకులు శివమూర్తి స్వామి, సిద్దేశ్వర స్వామిలు మంత్రాలు వల్లిస్తుండగా గ్రామ సర్పంచ్ పూజలు నిర్వహించారు.



విలేకరులతో మాట్లాడుతున్న టిఆర్ఎస్‌వి జిల్లా అధ్యక్షులు మహేష్



రఘునందన్‌రావు దిష్టిబొమ్మను దహనం చేస్తున్న టిఆర్ఎస్ శ్రేణులు

# మంత్రి హరీష్‌రావుపై అనుచిత వ్యాఖ్యలు తగవు

**దుబ్బాక ఎమ్మెల్యే భాష తీరు మార్చుకో : టిఆర్ఎస్‌వి జిల్లా అధ్యక్షులు మహేష్**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి/తొగుట, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** మునుగోడు ఉప ఎన్నికలో ప్రచారం చేస్తున్న బిజెపి ఎమ్మెల్యేలను మీ మీ నియోజకవర్గాలలో ఏం అభివృద్ధి చేశారో చెప్పగలరా అని ప్రశ్నిస్తున్న ప్రజలకు సమాధానం చెప్పలేక మంత్రి తన్నీరు హరీష్‌రావు దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని టిఆర్ఎస్‌వి జిల్లా అధ్యక్షులు మెరుగు మహేష్ మండిపడ్డారు. జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు భాష తీరుమార్చుకోవాలని లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కొవల్సి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్రంలో సిఎం కెసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే ప్రజలకు అందుతున్నాయి తప్ప కేంద్రం నుంచి ఏవైన సంక్షేమ పథకాలు పేదల కోసం తీసుకవచ్చారని ప్రశ్నించారు. బిజెపి పార్టీ అబద్దాల జూటమాటలు నమ్మి దుబ్బాక, హుజురాబాద్ ప్రజలు మోసపోయరని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి నాయకుల జూట మాటలు మునుగోడు ప్రజలు నమ్మెపరిస్థితిలో లేరని పేర్కొన్నారు. రఘునందన్‌రావు మచ్చలేని నాయకుడు ప్రజా సంక్షేమానికి నిరంతరం పాటు పడే వ్యక్తి మంత్రి హరీష్‌రావుపై మరోసారి అనుచిత వ్యాఖ్యాలు చేస్తు ఖబర్ధార్ అని హెచ్చరించారు. మునుగోడులో టిఆర్ఎస్ విజయాన్ని ఎవరు అపలేరన్నారు. సమావేశంలో టిఆర్ఎస్‌వి నాయకులు గరిపల్లి మహిపాల్‌గౌడ్, రమేష్, శ్రీకాంత్, నరేష్, గుజ్జ రాజు, అకుల సతీష్, గుడిమల్ల రాజలింగం, రాజశేఖర్‌రెడ్డి, హరికృష్ణ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

### తొగుటలో..

నాడు తెలంగాణ ఉద్యమంలో నేటీ తెలంగాణ అభివృద్ధిలో ముందజలో ఉన్న ప్రజా నాయకుడు మంత్రి తన్నీరు హరీష్‌రావుపై దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు విమర్శలు చేయడం సూర్యుని పైకి ఉమ్మేసినట్లుగా ఉంటుందని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో మంత్రి హరీష్‌రావుపై దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అనుచిత వ్యాఖ్యాలు చేసినందులకు నిరసనగా టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అయన దిష్టిబొమ్మను బుధవారం తొగుట మండల కేంద్రంలో దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాకలో గెలిచి రెండు యేండ్లు గడిచిపోతున్న ఒక్క రూపాయి అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. మరో సారి మంత్రి హరీష్‌రావు అనుచిత వ్యాఖ్యాలు చేస్తే అడుగడుగున అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు దోమల కొమురయ్య, కంది రామిరెడ్డి, కుంభాల శ్రీనివాస్, బక్క కనకయ్య, దేవునూరి పోచయ్య, కొమ్ము శరత్,సూతరి రమేష్, రవీందర్, శ్రీశైలం, నర్సింలు, యాదగిరి, మల్లేశం, అనిల్, మహేష్, రాములు, కిరణ్‌కుమార్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, కిషన్, అశోక్, లక్ష్మీనారాయణ, స్వామిగౌడ్, రాజశేఖర్, గణేష్, వెంకటేష్, బాలేష్, కర్ణాకర్, కుమార్, ప్రవీణ్ పాల్గొన్నారు.

### జహీరాబాద్‌లో..

**జహీరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** అభివృద్దే లక్ష్యంగా సేవలు అందిస్తున్న రాష్ట్ర మంత్రి తన్నీరు హరీష్‌రావుపై దుబ్బాక బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని టిఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నాయకులు నామ రవికిరణ్ గుప్తా, పార్టీ మాజీ అధ్యక్షులు యాకూబ్‌లు మాట్లాడుతూ మునుగోడులో బిజెపి ఎమ్మెల్యేలను ప్రజలు నిలదీస్తుంటే ప్రజలకు సమాదానం చెప్పలేని ఆ పార్టీ నాయకులు రాష్ట్ర మంత్రిపై అవాకాలు చవాకులు పేలడం ఏమిటని వారు ప్రశ్నించారు. రాఘునందన్‌రావు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని హితువు పలికారు. దుబ్బాక ఉప ఎన్నికల సందర్భంగా 3వేల పెన్షన్లు మంజూరు చేస్తానని హామి ఇచ్చి ఇంత వరకు కేంద్రం నుంచి మంజూరు చేయించుకోలేకపోయారో సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో నాయకులు రాజ రమేష్ యాదవ్, పరుషరాం, బరూర్ దత్తాత్రి, ప్రమోద్ సద్రా, గణేష్ టేక్మాల్ నరేష్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, గౌస్, ఆరిఫ్, గఫర్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే రఘునందన్‌రావు వ్యాఖ్యలను ఖండిస్తున్న టిఆర్ఎస్ నాయకులు

# చేనేత రంగంపై జిఎస్‌టి ఎత్తేయాలి : ఎమ్మెల్యే



చేనేత కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**పటాన్‌చెరువు, అక్టోబరు 26, ప్రభాతవార్త:** చేనేత ఉత్పత్తులపై జీఎస్టీ ఎత్తివేయాలని పటాన్‌చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. చేనేతపై జీఎస్‌టిని ఎత్తేయాలని డిమాండ్ చేస్తూ టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆధ్వర్యంలో ప్రారంభించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదికి పోస్టు కార్డుల ఉద్యమాన్ని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ మున్సిపాలిటి పరిధిలోని 1వ వార్డులో ప్రారంభించారు. వార్డులోని చేనేత కార్మికులను కలుసుకుని వారికి ఎదురవుతున్న సమస్యలను అడగితెలుసుకున్నారు. చేనేతపై జీఎస్‌టితో పేదలైన చేనేతపై ఆదారపడ్డ ప్రజలు సమస్యలకు లోనవుతున్నారని విచారం వ్యక్తం చేశారు. కార్మికులతో కలిసి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి స్వయంగా ప్రధాన మంత్రికి ఉత్తరం రాశారు.

చేనేతపై 5 శాతం జీఎస్‌టి విధించడం దారుణమని ఆందోళన వ్యక్తం చేశారు. చేనేత రంగాన్ని వ్యాపారంగా చూడొద్దని హితువు పలికారు. రాష్ట్రంలో చేనేత రంగానికి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జీవం పోశారని గుర్తు చేశారు. చేనేత కార్మికుల వయో పరిమితిని తగ్గించి పెన్షన్లు అందచేస్తున్న ఘనత భారత దేశంలో కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే అమలవుతోందని పేర్కొన్నారు. బతుకమ్మ చీరలను నేయడం సైతం చేనేత కార్మికులు అప్పగించి వారి అభ్యున్నతికి టిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోంద న్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపికి గుణపాఠం చెప్పాలని నియోజకవర్గ ప్రజలకు వివరించారు.

# ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు

**రాయపోల్,అక్టోబర్ 26 ప్రభాతవార్త :** టీఆర్ఎస్ నాయకులు దుబ్బాక ఎమ్మెల్యే మాదవనేని రఘునందన్‌రావుపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని బిజెపి మండల అధ్యక్షులు మాదాసు వెంకట్‌గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు రవీందర్‌రెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చ అధ్యక్షులు మంకిడి స్వామిలు అన్నారు. బుధవారం రాయపోల్ మం డల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బిజెపి నాయకులు సిఎం కెసిఆర్, మంత్రులు హరీష్‌రావు, కేటిఆర్‌ల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. ప్రతి గ్రామ పంచాయతీలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని అన్నా రు. ఎన్నికల ముందు దళితుడే ముఖ్య మంత్రి అని కేసిఆర్ హామీ ఇచ్చి ఈ రోజు తానే ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నాడని అన్నారు. దుబ్బాక ఉప ఎన్నికలలో ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు సిద్దిపేట, దుబ్బాక తనకు రెండు కళ్ల లాంటివని ఈ రోజు సిద్దిపేట నియోజకవర్గం అభివృద్ధి చెందుతుంటే దుబ్బాక నియోజకవర్గానికి నిధులు ఎందుకు ఇవ్వడం లేదని, సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్, సిద్దిపేట తప్ప మిగిత నియోజకవర్గాలు ఏం పాపం చేసాయని ఎందుకు అభి వృద్ధి చేయడం లేదని అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో కిరాయి గుండాలను పెట్టి ఎమ్మెల్యే రఘునందన్‌రావుపై దాడులు చేయించడం సిగ్గుచేటని అన్నారు. ఒక ఎమ్మెల్యే ప్రశ్నిస్తే ఆయన దిష్టిబొమ్మను దహనం చేయడం ఎంత వరకు సమంజసమని అన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో ఎమ్మెల్యే రఘునం దన్‌రావు గెలిచాకనే అభివృద్ధి పనులు సజావుగా జరుగుతున్నాయని అన్నారు. ఈ రోజు రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి ఎందుకు అభివృద్ధి చేయడం లేదని ప్రశ్నించారు. దుబ్బాక ఎమ్మెల్యేపై మళ్లీ ఆసత్యపు ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు తిరుపతిరెడ్డి, బాస్కర్‌రెడ్డి, క్రిష్ణాగౌడ్, సత్యం, రాజు గౌడ్, వెంకట్‌గౌడ్, నర్సింలు, సుకేందర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, బాల్‌రాజు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



సిఎం కేసిఆర్, మంత్రులు హరీష్‌రావు, కేటిఆర్‌ల దిష్టిబొమ్మలను దహనం చేస్తున్న దృశ్యం



రక్తదానం చేస్తున్న సీపీ శ్వేత

# పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవల్లో భాగంగా రక్తదాన శిబిరం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం(ఫ్లాగ్ డే) వారోత్సవల్లో భాగంగా జిల్లా కేంద్రంలో బుధవారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని సీపీ శ్వేత చేతుల మీదుగా ప్రారంభించగా పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. సీపీ శ్వేత సైతం రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. మెగా రక్తదాన శిబిరంలో 180 యూనిట్ల రక్తం సేకరించారు. సేకరించిన రక్తాన్ని సిద్దిపేట ప్రభుత్వ అసుపత్రి బ్లడ్ బ్యాంకు అందించారు. రక్తదానం చేసిన పోలీసు అధికారులు, సిబ్బంది, వివిధ యువజన సంఘాలు, యువకులు, ప్రజాప్రతినిధులను సీపీ అభినందించారు. అనంతరం సీపీ కార్యాలయం పక్షన అప్రిసియేషన్ సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమ ంలో పోలీసు అధికారులు సందెపొగు మహేందర్, రామచంద్రరావు, చల్లా దేవరెడ్డి, రమేష్, సతీష్, ఫణిందర్, రఘుపతిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, ధరణికుమార్, శ్రీధర్‌రెడ్డి, రామకృష్ణ, బిక్షపతి, భానుప్రకాష్, కృష్ణ, వీరాప్రసాద్, రాజశేఖర్‌రెడ్డి, సిద్దిపేట ప్రభుత్వ అసుపత్రి బ్లడ్ బ్యాంక్ మెడికల్ అఫీసర్ అరుణ, అసిస్టెంట్ మెడికల్ అఫీసర్ గీత తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడులో ముదిరాజ్‌ల మద్దతు టిఆర్ఎస్‌కే

**-టిఆర్ఎస్ రాష్ట్ర నేత నీలం మధు ముదిరాజ్**



మంత్రి కేటిఆర్‌ను కలిసిన నీలం మధు ముదిరాజ్

**పటాన్‌చెరువు, అక్టోబరు 26, ప్రభాతవార్త:** నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ శాసన సభ ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికే ముదిరాజ్‌ల మద్దతు ఉంటుందని టిఆర్ఎస్ రాష్ట్ర నేత నీలం మధు ముదిరాజ్ అన్నారు. వికారాబాద్ మన్నెగూడలోని వేద కన్వెన్షన్‌హాల్‌లో రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బండ ప్రకాశ్ ఆధ్వర్యంలో ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన మంత్రులు కేటిఆర్, తలసాని శ్రీనివాస్‌యాదవ్‌లను నీలం మధు కలిసి ముదిరాజ్‌లకు మునుగోడులో టిఆర్ఎస్‌కు మద్దతు ప్రకటించారని పేర్కొన్నారు. మునుగోడులో బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు డిపాజిట్‌లు గల్లంతు కావడం ఖాయమని నీలం మధు పేర్కొన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ నాయకులు, పటాన్‌చెరువు ఎన్ఎంఆర్ యువసేల సభ్యులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణ పనులు

**సంగారెడ్డి మున్సిపాలిటీ, అక్టోబర్ 26, ప్రభాతవార్త:** సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని సిద్ధర్థనగర్ కాలనీ సర్వే నెంబర్ 196 లోని ప్లాట్ నెంబర్ 6/1, 6/2 ఎ లో నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్ అనుమతి లేకున్నా సదురు యజమాని సెల్లార్ కోసం గుంతలు తీసి సెల్లార్ నిర్మాణం చేస్తున్నారని, అదే విదంగా ప్రధాన రోడ్డు, అంతర్గత రోడ్డును ప్లాన్‌లో తగ్గించి చూపి రోడ్డు స్థలంలో ప్రహరిగోడ నిర్మాణం చేస్తున్నారాని దీనివలన కాలనీ వాసులకు రాకపోకలకు ఇబ్బందిగా మారి సమస్యలు వస్తున్నాయని, వెంటనే విచారణ చేసి నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్నా నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని సిద్ధార్థనగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జి మల్లయ్య ఆధ్వర్యంలో సంగారెడ్డి మున్సిపాల్ మేనేజర్ విజయలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఫోరమ్‌ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.



సంగారెడ్డి మున్సిపల్ మేనేజర్ విజయలక్ష్మికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం


రాహుల్ గాంధీ బస చేసేందుకు స్థలాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

## భారత్ జోడో యాత్రను విజయవంతం చేయాలి

**పెద్దశంకరంపేట, అక్టోబర్ 26 ప్రభాతవార్త:** భారత్ జోడో యాత్రను విజయవంతం చేయాలని ఉమ్మడి జిల్లా ప్రణాళిక సంఘం మాజీ సభ్యులు నగేష్ షెట్కార్, టీపీసీసీ సభ్యులు కె.శ్రీనివాస్ అన్నారు. బుధవారం పెద్ద శంకరంపేట మండలం కమలాపూర్ వద్ద రాహుల్ గాంధీ బస చేసేందుకు స్థలాన్ని పరిశీలించారు. అల్లాదుర్గం నుండి పాదయాత్ర ప్రారంభమై ఉదయం 10 గంటలకు కమలాపూర్‌కు చేరుకుంటుందని, విశ్రాంతి తరువాత సాయంత్రం తిరిగి ప్రారంభమవుతుందన్నారు. పాదయాత్రకు నారాయణ ఖేడ్ నియోజకవర్గం నుంచి భారీఎత్తున జన సమీకరణ చేపడుతున్నామని చెప్పారు. యువత, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జోడో యాత్రను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాయిని మధు, మాజీ అధ్యక్షుడు జనార్దన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రంగారెడ్డి, డీసీసీ సభ్యులు రాజేందర్‌గౌడ్, సర్పంచి అంజిరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, జహంగీర్, వసీం, రోమాల సాయిలు, గోవిందరావు, భాను తదితరులు ఉన్నారు.

## పోలీసు అమరవీరుల వారోత్సవం...


బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**కొల్చారం, అక్టోబర్ 26 ప్రభాతవార్త:** అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినోత్సవం జరుపుకుంటున్నామని ఎస్ఐ సార శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బుధవారం కొల్చారం మండలం రంగంపేట నుంచి సంగాయిపేట గ్రామం వరకు పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సార శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ పోలీస్ వ్యవస్థ ప్రజలకు సేవ చేయడానికే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి మచ్చ శ్రీనివాస్, నాయకులు గోకని రాజాగౌడ్, బచ్చంగారి సత్యంగౌడ్, యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## నర్సాపూర్‌లో రక్తదానం...

**నర్సాపూర్, అక్టోబర్ 26, ప్రభాతవార్త:** రక్తదానం చేయడం మరొకరికి ప్రాణదానం చేయడంతో సమానమని సిఐ షేక్‌లాల్ మధార్ అన్నారు. బుధవారం నర్సాపూర్ పోలీస్‌స్టేషన్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని తూప్రాన్ డీఎస్పీ యాదగిరిరెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని సిఐ షేక్‌లాల్ మధార్, ఎస్ఐ గంగరాజు ప్రారంభించారు. అనంతరం వారు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సిఐ షేక్ లాల్ మదార్ మాట్లాడుతూ రక్తదానం చేస్తే ప్రాణదానం చేసినట్లవుతుందన్నారు. ఎస్ఐ గంగరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఇంకొకరి ప్రాణాలు నిలబెట్టాలన్నారు. కార్యక్రమంలో కాగజ్‌మద్దూర్ సర్పంచ్ శివకుమార్, వివిధగ్రామాల సర్పంచ్‌లు, యువకులు, పోలీసులు పాల్గొన్నారు.

## పాపన్నగౌడ్ పోస్టల్ కవర్ ఆవిష్కరించడం శుభపరిణామం

### గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్


మాట్లాడుతున్న వాల్దాస్ మల్లేష్‌గౌడ్, గౌడ సంఘం నాయకులు

**నర్సాపూర్, అక్టోబర్ 26, ప్రభాతవార్త:** బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాడిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ పేరిట పోస్టల్ కవర్ కేంద్ర ప్రభుత్వం ఆవిష్కరించడం శుభపరిణామమని గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్ పేర్కొన్నారు. బుధవారం నర్సాపూర్‌లో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గౌడ కులస్తుల మనోభావాలను గుర్తించి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ పేరిట పోస్టల్ కవర్‌ను ఆవిష్కరించడం ఎంతో గర్వకారణమన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని త్యాగరాయ గానసభ ఆడిటోరియంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్, మాజీ ఎంపి భూర నర్సయ్యగౌడ్ చేతుల మీదుగా ఈ పోస్టల్ కవర్‌ను ఆవిష్కరించడం జరిగుతుందదన్నారు. పోస్టల్ కవర్ ఆవిష్కరణ కార్యక్రమానికి నర్సాపూర్ నుండి గౌడ జనులు భారీ సంఖ్యలో తరలి వెళ్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు పాపగారి చిన్న రమేశ్‌గౌడ్, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, శివ్వంపేట మండల అధ్యక్షులు నల్ల రవిగౌడ్, నాయకులు చందుగౌడ్, రాకేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

## ఫిజియోథెరపితో గుణాత్మకమైన మార్పులు

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త:** ఫిజియోథెరపి ద్వారా చిన్నారుల్లో గుణాత్మకమైన మార్పులు తేవచ్చని ఫిజియోథెరపి శిక్షకురాలు నాగరాణి తెలిపారు. బుధవారం చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో నిర్వహిస్తున్న ఫిజియోథెరపి శిభిరంలో ఆమె విద్యార్థులకు ఫిజియోథెరపి నిర్వహించారు ఆమె మాట్లాడుతూ ప్రతి బుధవారం 5 సంవత్సరాల నుండి 15 సంవత్సరాలవరకు ఉన్న పిల్లలకు ఈ శిబిరంలో ఉచితంగా ఫిజియోథెరపి అందిస్తున్నామని, పిల్లల తల్లితండ్రులు కూడ ఇంటి వద్ద వారికి వ్యాయామం చేయించాలన్నారు. సెప్టెంబరు 2021 నుండి ఈ శిభిరాన్ని నడిపిస్తున్నామని, ప్రతి వారం చిన్నారులు శారీరక, మానసిక వైకల్యం కలిగిన విద్యార్థులు కేంద్రానికి వస్తున్నారని, తల్లితండ్రులకు కూడ ఏలా వ్యాయమం చేయించాలో నేర్పిస్తున్నామని తెలిపారు. ఈ శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

**భవిత నిర్వాహకురాలు ఎక్కడ ?**

ప్రభుత్వం ఏర్పాటు చేసిన భవిత కేంద్రంలో నిర్వాహకురాలు శ్వేత కేంద్రానికి రాక నెలలు గడిచిపోతున్నాయని మానసిక విద్యార్థుల తల్లి తండ్రులు తెలిపారు. గతంలో శాలిపేటలో వికలాంగులకు పాఠాలు చెబుతుండేదని, అక్కడే కేంద్రాన్ని నిర్వహిస్తుండేదని, కొన్ని కారణాలవల్ల భవిత కేంద్రాన్ని చిన్నశంకరంపేట పట్టణంలోని మానవ వనరుల కేంద్రానికి తరలించారు. కానీ ఆమె కేంద్రానికి రాక నెలలు గడుస్తున్న అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. ఈ విషయమై వార్త ఎంఈవో యాదగిరిని వివరణ కోరగా, నిర్వాహకులు శ్వేత రావడం లేదని తన దృష్టికి రాలేదని, 5 మండలాల ఇంచార్జ్ ఎంఈవోగా ఉండటంతో పనిభారం పెరిగిందని, విచారణ చేపట్టి ఆమెపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## నాటిన చెట్లకు బయోఫెన్సింగ్ చేయండి

**దోమ, అక్టోబర్ 26 ప్రభాతవార్త :** రోడ్డుకు ఇరువైపుల పెట్టిన చెట్లకు ముళ్ళకంపతో బయోఫెన్సింగ్ చేయాలని దోమ సర్పంచ్ రాజిరెడ్డి తెలిపారు. బుధవారం దోమ మండల కేంద్రంలోని తిమాయపల్లి, రోడ్డుకు హరితహారంలో ఇరు వైపుల పెట్టిన చెట్లను పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడు తూ.... అక్కడ అక్కడ చెట్లకొమ్మలతో వేసిన ఫెన్సింగ్‌తో లాభం లేదని అన్నారు. ముళ్ళకంపతోనే మాత్రం వేయించాలని ఉపాధి హామి పథకం సిబ్బందికి తెలియజేశారు. ముళ్ళకంపను దూరం నుండి తెచ్చి నాటితే అదనంగా కూలీలకు డబ్బులు చెల్లించాలని సూచించారు. రోడ్డుకు ఇరువైపుల ఇంకా చెక్కలు నాటాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో దోమ పాల ఉత్పత్తి దారుల సంఘం అధ్యక్షులు గోపాల్‌గారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రులపై ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి


సమావేశంలో మాట్లాడుతున్న టీఆర్ఎస్ నాయకులు

**దుబ్బాక, (అక్బర్‌పేట-భూంపల్లి) అక్టోబర్ 26, ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌ని అసభ్య పదజాలంతో దూషించడం సరికాదని, అనుచిత వాక్యాలు మానుకోవాలని భూంపల్లి మండల టీఆర్ఎస్ నాయకులు ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ బక్కి వెంకటయ్య, సర్పంచులు గుండా శంకర్, కంచం యాదగిరి, కాలేరి శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు మండల కుమార్, ఆత్మకమిటి డైరెక్టర్లు రామేష్, దుబ్బరాజం, కిషన్, టీఆర్ఎస్ నాయకులు ర్యాకం శ్రీరాములు, చింత కృష్ణ, కుతురు కుమార్, జీడిపల్లి రావి, బండమీది మల్లయ్య, బాల్తె వెకటేశం, పంజాల శ్రీనివాస్, పాపని సురేష్ గౌడ్, బుచ్చయ్యలు అన్నారు. మంగళవారం అక్బర్‌పేట-భూంపలి మండల కేంద్రంలో రాష్ట్ర మంత్రులపై అనుచిత వాక్యాలు చేసిన ఎమ్మెల్యే రఘునందన్‌రావు దిష్టిబొమ్మను బుధవారం దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే రఘునందన్ రావు గెలిచిన నాటి నుండి నేటి వరకు దుబ్బాక నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పని ఏ ఒక్కటీ లేదన్నారు. మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేసి ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచావన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామిలను తుంగాలోకి తొక్కి నియోజకవర్గ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేశారని ఆరోపించారు. రఘునందన్ రావు వెంటనే క్షమాపన చెప్పకపోతే గ్రామాల్లో తిరగనియ బోమని ఎక్కడికక్కడే అడ్డు కుంటామని హెచ్చరించారు. దుబ్బాక నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి చాలదన్నట్లు మునుగోడు అభివృద్ధి చేస్తామని చెప్పడం సుగ్గుచేటన్నారు.

## యాదవ్ సదర్ సంబరాలను విజయవంతం చేద్దాం

**షాద్‌నగర్, అక్టోబర్ 26, (ప్రభాతవార్త) :** మున్సిపల్ పరిధిలోని 22వ వార్డులో గల కేశంపేట రోడ్డులో వచ్చే మంగళవారం ఘనంగా యాదవ్ సదర్ నిర్వహిస్తున్నామని, ఈ ఉత్సవాలకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరై విజయవంతం చేద్దామని మాజీ కౌన్సిలర్ పుష్పమ్మ, టీపీ సీసీ సెక్రెటరీ ఆలుగడ్డ ప్రవీణ్‌యాదవ్‌లు పిలుపునిచ్చారు. బుధవారం ఈ మేరకు వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ... సదర్ ఉత్సవాలలో హర్యానాకు చెంది న టాప్ బుల్స్, దున్న రాజులు శ్రీ కృష్ణ, 33 కోట్ల విలువ గల కింగ్ ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని, షాద్‌నగర్ ప్రజలకు కానువిందు చేయబోతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజ య్యయాదవ్, షాద్‌నగర్ మాజీ కమిటీ ఛైర్మన్ యాదయ్యయాదవ్‌లు హాజర వుతున్నాట్లు వారు వివరించారు. దున్న రాజులకు తమ ఇంటి నుంచి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ యాదయ్యయాదవ్‌ల ఆధ్వ ర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సదర్ ఉత్సవాలకు బయలు దేరుతాయని తెలిపారు. మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు షాద్‌నగర్ తాలూకాలోని యాదవ సోదరులు, యాదవ బంధువులు షాద్‌నగర్ మున్సిపల్ ఛైర్మన్, కౌన్సిలర్లు, షాద్‌నగర్ నియోజకవర్గ, పట్టణ ప్రజలు, అన్ని కుల సం ఘాలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వా రు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వై.యాదయ్య యాదవ్, యాదవ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థులకు 'ఓపెన్ హౌస్'

**మొయినాబాద్, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** పోలీసుల అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు ఒపెన్ హౌస్ కార్యాక్రమాన్ని మొయినాబాద్ ఇన్స్‌పెక్టర్ డి.కె లక్ష్మిరెడ్డి నిర్వహించారు. బుధవారం మండలంలోని పోలీస్టేషన్‌లో పోలీసుల అమరవీరుల వారోత్సవాల్లో భాగం గా పోలీస్టేషన్ వెనకాల ఉన్నటువంటి తెలంగాణ సాంఘీక సంక్షేమ బాలికల పాఠశాల విద్యార్థులతో ఓపెన్ హౌస్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో సిఐ లక్ష్మిరెడ్డితో పాటు పోలీస్ సిబ్బంది పోలీస్టేషన్‌లో సిఐ నుండి రైటర్ వరకు వారి ఉద్యోగ బాధ్యతలను విధుల గురించి వివరించడం జరిగింది, ఈ సందర్భంగా విద్యార్థినీలను ఉద్దేశించి సిఐ మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరుల గురించి విద్యార్థినిలకు వివరించారు అదేవిధంగా విద్యార్థి దశ నుండి సమాజం పట్ల ఉండాల్సి బాధ్యత గురించి, చట్టపరమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు, సమాజంలో మహిళలపై జరు గుతున్న దాడులను గూర్చి, మహిళల పట్ల జరుగుతున్న నేరాల గురించి అవగా హన కల్పించారు, ఆపదలో ఉన్న సమయంలో డయల్ 100 ను ఏలా వాడాలో విద్యార్థులకు వివరించారు. సొంత ఇంటిని, తల్లి దండ్రులను వదిలేసి ఇంత దూ రం హస్టల్లో ఉండడం గోప్ప విషయం కాదని బుద్దిగా చదువుకోని ప్రయోజకులై, కన్న వారికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు, మీరు గోప్పగా చదవుకోని ప్రయోజకులైన్నప్పుడు మాత్రమే మీ తల్లి దండ్రులకు నిజమైన సంతో షం, గౌరవం దక్కుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో ఎస్ఐ లింగ్యనాయక్, ఎస్ఐ ప్రణేయ్ తేజ్ రెడ్డి, పోలుసు బృందం పాల్గొన్నారు.

## అమరవీరుల ఆశయాలను సాధించాలి

**యాచారం, అక్టోబర్ 26 ప్రభాతవార్త:** ఎర్ర జెండా ముద్దుబిడ్డలు, అమరుల ఆశయాలను సాధించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, వ్యకాస జిల్లా అధ్యక్షుడు పి. అంజయ్య పేర్కొన్నారు. బుధవారం దివంగత కామ్రేడ్స్ పాషా, నరహరిల 33వ వర్ధంతి కార్యక్రమాలను మండలంలోని నంది వన పర్తి, ధర్మన్నగూడెం గ్రామాల్లో సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కా ర్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అంజయ్య అమరుల చిత్రపటాలకు పూలమాల లు వేసి నివాళులు అర్పించారు. అమరవీరుల ఆశయాల సాధనకు నేటి యువతరం ఉద్యమించాలన్నారు. పేద ప్రజల సమస్యల పరిష్కారానికి పాషా, నరహరిలు ఎంత గానో కృషి చేశారని, వారి సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎం. భాషయ్య, సిపిఎం మండల నాయకులు శ్రీమన్నారాయణ, మల్లేష్, ఉపసర్పంచ్ పండుచారి, కార్యదర్శులు జంగయ్య, రమేష్, సత్యానా రాయణ, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు ఎం. రాములు, గోపాలకృష్ణ, భీమయ్య, హనుమంతు, యాద య్య, సత్యనారాయణ, ఎం. సత్తయ్య, రామారావు, బాల్‌రాజు, రవీంద్ర, బాలకృష్ణ, దశరథ, ఈశ్వరయ్య, మల్లేష్, బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు ఎన్నికల ప్రచారంలో బిజెపి నాయకులు

**యాచారం, అక్టోబర్ 26 ప్రభాతవార్త:** మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండల బిజె పి నాయకులు, నల్లవెల్లి సర్పంచ్ దేరంగుల రాజు ఆధ్వర్యంలో మర్రిగూడ మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఎంతగానో ఉపకరిస్తున్నాయన్నారు. బిజెపి తోనే అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమన్నారు. రాష్ట్రం లోని టిఆర్ఎస్ ప్రభుత్వం ఎనిమిదేళ్ల పరిపాలనలో మునుగోడు నియోజకవర్గాన్ని ఏ విధంగానూ అభివృద్ధి చేయలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం, మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలి పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జిలు, పధాదికారులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తపస్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

**వికారాబాద్, అక్టోబర్ 26, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం వికారాబాద్ జిల్లా నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. పట్టణంలోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో తపస్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కర్యాక్రమానికి సంఘం రాష్ట్ర అధ్యక్షులు క ంగంటి హ ుమంతరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమావేశం అనంతరం తపస్ వికారాబాద్ జిల్లా సంస్థాగత ఎన్నికలు 2022-2025 ల ు నిర్వహించారు. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా కొత్తగడి అంజిరెడ్డి, మహేంద్ర బహదూర్, జిల్లా గౌరవ అధ్యక్షులుగా వెంకటయ్య, కోశాధికారిగా నర్సింలు ను ఏకగ్రీవంగా ఎ ్నుకోనడం జరిగింది. ఎన్నికల అధికారులుగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ జిల్లా కార్యవాహ అనంతరెడ్డి, సిద్ధరామేశ్వర్ లు వ్యవహరించారు. ఈ సందర్భం గా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ, జీవో నం. 317 వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులకు త్వరగా న్యాయం చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నిరంతరం ఉపాధ్యా య, విద్యారంగ సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తుందని, సంఘాన్ని బ లోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సంగెం లక్ష్మీకాంతరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూస రాము లు, జాక వెంకటేశం, దోమ కమాల్ రెడ్డి, ఆనందం, రాష్ట్ర మీడియా కన్వీనర్ కర ణం లక్ష్మీ కాంతరావు, జిల్లా ఉపాధ్యక్షులు రమేష్‌కుమార్ యాదవ్, ప్రసాద్‌కు మార్, మల్లేశం స్వామి, జిల్లా కార్యదర్శులు చంద్రమౌళి, జిల్లా మహిళా ఉపాధ్య క్షురాలు గీతానందిని, జిల్లా మహిళా కార్యదర్శి శ్రీలత రెడ్డి, జిల్లా సాంస్కృతిక కార్యదర్శి రమాదేవి, సీనియర్ సభ్యులు మల్లయ్య, క్రిష్ణరెడ్డి పాల్గొన్నారు.

## కెటిఆర్‌ను కలిసిన శంషాబాద్ జడ్పిటీసి నిరటి తన్విరాజు

**శంషాబాద్ అక్టోబర్26, ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నీరటి తన్విరాజు ,మండల టిఆర్ఎస్ నాయకుడు నీరటి రాజు ముదిరాజ్ బుధవారం రాష్ట్ర ఐటి మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును కలిశారు. మునుగోడు నియోజకవర్గం ఉప ఎన్నికల్లో భాగంగా మన్నేగుడలో నిర్వహించిన ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనంలో వారు ఆయనను కలిశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభి వృద్ధి పథకాలు సంక్షేమ కార్యక్రమాలు పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపిస్తాయని భరోసా ఇంచ్చారు. ముదిరాజ్ కులస్తులందరూ టిఆర్ఎస్ కు అండగా నిలుస్తున్నారని తప్పకుండా భారీ విజయం సాధించి తీరుతామని తన్విరాజు ముదిరాజ్ అన్నారు.

## ఆకట్టుకున్న విద్యార్థుల టిఎల్ఎం మేళా

**కొడంగల్, అక్టోబర్ 26ప్రభాతవార్త :** మండల పరిధిలోని పాతకొడంగల్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం నిర్వ హించిన టీఎల్ఎం మేళా ఆకట్టుకుంది. విద్యార్దులు వివిధ చార్టులతో వేసిన చిత్రాలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన హస్నాబాద్ క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు మారుతినారాయణ విద్యార్థులు తయారుచేసిన టీఎల్ఎంను చూసి వారిని అభినందించారు. టీఎల్ఎం మేళాలో ప్రతిభ కనబర్చిన విద్యార్దులకు ఆయన బహుమతి ప్రదానం చేశారు. కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు క్రాంతికుమార్, క్లస్టర్ సీఆర్పీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## లంపి స్కిన్ వ్యాధి నివారణకు టీకాలు వేయించాలి : సర్పంచ్

**పెద్దేముల్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** లంపి స్కిన్ వ్యాధి నివారణ కోసం పశువులకు తప్పనిసరి టీకాలు వేయించాలని సర్పంచ్ ఆర్.శ్రావన్ అన్నారు. బుదవారం పెద్దేముల్ మండలం మంబాపూర్‌లో సర్పంచ్ ఆర్.శ్రావన్, మండల పశువైద్యాదికారి వెంకట్‌రాజుతో కలిసి పశువులకు వ్యాక్సిన్ వేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లంపి స్కిన్ వ్యాధి సోకిన పశువులను మిగతా పశువులకు దూరంగా ఉంచాలని అన్నారు. రైతులు తమ దగ్గర ఉన్న పశువులకు తప్పనిసరి వ్యాక్సిన్ వేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కంపౌండర్ ఇమ్రాన్, రైతులు వెంకటయ్య, బాలప్ప, బందెప్ప, రాజు, లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## యాదవుల సమ్మేళనానికి తరలిన నాయకులు

**తలకొండపల్లి అక్టోబర్ 26, ప్రభాతవార్త :** మంత్రి కెటిఆర్ ఆధ్వర్యంలో గొల్ల కురుమ యాదవ సమ్మేళనం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గొల్ల కురుమ యాదవ సమ్మేళనం నిర్వహించారు. ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పిలుపు మేరకు గొల్ల కురుమ యాదవుల సమ్మేళానానికి తలకొండపల్లి మండల టిఆర్ ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తు న యాదవ సోదరులు హైదరాబాద్ బయలుదేరారు. ఈ కార్యక్రమాన్ని సిఎల్ శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ... గొల్ల ,కురుమ, యాదవ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని యాదవుల ఐక్యతను తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాల అభివృద్ధి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల యాదవ్ సంఘం అధ్యక్షుడు సత్తయ్య యాదవ్, యాదయ్య, జంగయ్య యాదవ్, లక్ష్మయ్య యాదవ్, మల్లయ్య యాదవ్, గణేష్ యాదవ్, జంగయ్య యాదవ్, వెంకటయ్య, శ్రీకాంత్, వివిధ గ్రామాల యాదవ సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


టిఆర్ఎస్, బిజెపి నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

## పోటాపోటీగా దిష్టిబొమ్మల దహనం

### -మీరా మేమా అనే తరహాలో బిజెపి, టిఆర్ఎస్ నాయకులు

**దుబ్బాక, ( అక్బర్‌పేట-భూంపల్లి) అక్టోబర్ 26, ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రులు హరీష్‌రావు, కెటిఆర్‌లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు దిష్టిబొమ్మను టీఆర్ఎస్ శ్రేణులు మంగళవారం దుబ్బాక బస్టాండ్‌లో దహనం చేశారు. దీనికి నిరసనగా బిజెపి శ్రేణులు రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనానికి పిలుపునిచ్చారు. ఈ విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ మహిళ నాయకురాళ్లు, నాయకులు ఒక్కసారిగా బస్టాండ్‌కు చేరుకుని రోడ్లపై బైఠాయించి దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకోవాలని నిరసన వ్యక్తం చేశారు. మీరా మేమా అనే విధంగా ఇరు పార్టీ నాయకులు ప్రయత్నించారు. దుబ్బాక బస్టాండ్‌లో ఒక్కసారిగా రాజకీయ హైటెన్షన్ మొదలైయింది. టిఆర్ఎస్ మహిళలు ఎకంగా చీపుర్లతో రోడ్డుపై బైఠాయించారు. ఇది గమనించిన పోలీసులు చోరవ తీసుకుని ఇరు వర్గాలను అదుపులోకి తీసుకోవాడంతో హై టెన్షన్‌కు ఒక్కసారిగా తెరదించి నట్టయింది.

## 10వ రోజుకు చేరుకున్న జెఏసి ఆందోళన


ఐఎంఎల్ డిపో ఎదుట నిరసన తెలుపుతున్న దృశ్యం

**కొల్చారం, అక్టోబర్ 26 ప్రభాతవార్త:** ఐఎంఎల్ డిపో డీఎం తన వైఖరిని మార్చుకోవాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని కొల్చారం మండలం చిన్నఘనపూర్ ఐఎంఎల్ డిపో జేఏసీ కమిటీ సభ్యులు పుల్లబోయిన మల్లేష్, సభ్యులు వెంకట్‌గౌడ్, తాటి నర్సింలు, లక్ష్మీనారాయణగౌడ్ అన్నారు. బుధవారం చిన్నఘనపూర్ ఐఎంఎల్ డిపో ముందు జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన 10వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జేఏసీ నేతలు డిపో ముందు డీఎంకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం డిపో డీఎంను కలిసి సమస్యను వివరించారు. అనంతరం జేఏసీ నేతలు పుల్లబోయిన మల్లేశం, వెంకట్‌గౌడ్, తాటి మల్లేశం, లక్ష్మీనారాయణగౌడ్‌లు మాట్లాడుతూ డీఎం రెండు నాలుకల ధోరణి వ్యవహరిస్తున్నారని జేఏసీ నేతలు మండిపడ్డారు. తమ గ్రామ యువతకు ఉపాధి దొరికే వరకు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి లక్ష్మీనారాయణగౌడ్, సొసైటీ డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూముల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి

**చౌడాపూర్ అక్టోబర్26, ప్రభాతవార్త :** పోడు భూములపై రైతులకు హక్కులు పొందడానికి ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల పరిధిలోని మందిపాల్ గ్రామం సర్పంచ్ మఠం ప్రమీల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పోడు భూముల సమస్యలపై అవగాహన కార్యక్రమా న్ని నిర్వహించారు. మండల తహసీల్దార్ అశోక్ కుమార్, ఫారెస్ట్ అధికారులు, రైతులకు పోడు భూముల హక్కులు పొందే విధానా న్ని, పోడు భూముల సర్వే ప్రక్రియ విధానాలను వివరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జడ్పిటిసి రాందాస్ మా ట్లాడుతూ... ముఖ్యమంత్రి కెసిఆర్, రైతులకు పోడు భూములపై హక్కులు కల్పించడం సంతోషకరమని, రైతుల కొరకు కెసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా ఉన్నా యని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ యువ నాయకుడు మఠం రాజశేఖర్, ఎంపిటిసి తనయుడు శంకర్, గ్రామ కార్యదర్శి స్వరూప, వడ్డే బాలరాజ్, వార్డు మెంబర్లు, రైతులు పాల్గొన్నారు.

## మునుగోడు సంగ్రామంలో బిజెపిదే విజయం

**శంషాబాద్ అక్టోబర్26, ప్రభాతవార్త :** మునుగోడు ఉప ఎన్నికల సమయంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి విజ యం సాధించబోతున్నారని ఆ పార్టీ సీనియర్ నాయకుడు వీటి విజయ్ కుమార్ పేర్కొన్నారు. మునుగోడు శాసనసభ ఎన్నికలు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నాయని రాష్ట్ర భవిష్యత్తును తేల్చే ఎన్నికలనీ ఆయన వివరించారు. కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం దేశ రక్షణ, ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసిందని నరేంద్ర మోడీని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ బిజెపికి ఓటు వేయాలని సూచించారు. విజ్ఞులైన మునుగోడు ఓటర్లు మద్యం మత్తుకు డబ్బుల ఆశకు లొంగకుండా బిజెపిని గెలిపిస్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అనేక సంవత్సరాలుగా అధికారంలో ఉన్నప్పటికి మునుగోడు అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం ఉప ఎన్నికల రాగానే ప్రజలను మభ్య పెట్టడానికి పలు కార్యక్రమాలను చేపట్టి నంతమాత్రన ప్రజలు మోసపోరని విజయకుమార్ స్పష్టం చేశారు. ఎవరు ఎన్ని ఎత్తులు వేసిన చివరికి విజయం బిజెపిని వరిస్తుందని అన్నారు.

## ప్రతి పేద కుటుంబానికి మంత్రి మల్లారెడ్డి అండ

**కీసర, అక్టోబర్26, ప్రభాతవార్తః** పేద కుటుంబానికి మంత్రి మల్లారెడ్డి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సర్పంచ్ నాయకపు మాధురి వెంకటేష్ అన్నారు. బుదవారం కీసరలో ఈ మద్యకాలంలో చనిపోయిన తమిళ తిరుపతి, తమిళ రవి, పిట్టల రాజు, అనసూయ, గుర్రం నరసింహారెడ్డి కుటుంబాలకు మంత్రి మల్లారెడ్డి ట్రస్టు ద్వారా ఒక్కొక్కరికి రూ. 5 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి సొంత నిధులతో పేద కుటుంబాలను ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు రాగుల మంగ, మండల మీడియా అధ్యక్షు లు గోరంటి ప్రవీణ్, గ్రామ పార్టీ అధ్యక్షులు చినింగణి బాలరాజు, ప్రధాన కార్యదర్శి రాగుల గణేష్, ఉపాధ్యక్షులు సుమన్, యూత్ అ ధ్యక్షులు మెట్టు పరమేష్, ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన మహేష్, బీసీ సెల్ అధ్యక్షులు మంత్రాల వెంకటేష్, యూత్ ఉపాధ్యక్షులు మిట్టపల్లి రాఘవేందర్‌గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 13 వ వార్డులో సిసి రోడ్డు పనులు ప్రారంభం

**పరిగి. అక్టోబర్ 26 ప్రభాతవార్త :** పరిగి పట్టణంలోని అన్ని వార్డులలో అబివృద్ధి కార్యక్రమాలు జరుపనున్నట్లు పరిగి మున్సిపల్ ఛైర్మెన్ ముకుంద అశోక్‌కుమార్ తెలిపారు. బుధవారం పరిగి టౌన్‌లోని 13 వవార్డులో సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మన నిధులతో మన గ్రామాలు, పట్టణాలు, అబివృద్ధి చేసుకోవడం జరుగుతుందని అన్నా రు. పదమూడవ వార్డులో సిసి రోడ్డు వేయడం వలన వార్డు ప్రజల కు సమస్య తీరిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఛైర్ పర్స న్ లక్ష్మీశ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్‌కమీషనర్ శ్రీనివాస్, పాల్గొన్నారు.

# లక్ష్మాపూర్ గ్రామ సర్పంచ్ భాగ్యమ్మ అనారోగ్యంతో మృతి


మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి(ఇన్‌సెట్‌లో భాగ్యమ్మ ఫైల్‌ఫొటో)

**రామాయంపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త:** మండల పరిధిలోని లక్ష్మాపూర్ గ్రామ సర్పంచ్ భాగ్యమ్మ అనారోగ్యంతో హైదరాబాద్ రష్ హాస్పిటల్ చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం మృతి చెందారు. భాగ్యమ్మ రెండుసార్లు సర్పంచ్‌గా ఎన్నికవడం జరిగింది. ఆమె మృతితో గ్రామ ప్రజలు దిగ్భ్రాంతికి గురైయ్యారు. అనారోగ్యంతో వారం రోజుల నుండి హైదరాబాద్‌లోని రష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం మృతి చెందింది. లక్ష్మాపూర్ గ్రామ ప్రజలు, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపిడీవో ఉమా దేవి, ప్రజాప్రతినిధులు ఆమె మృతిపట్ల సంతాపం వ్యక్తంచేశారు. ఆమె మృతితో గ్రామ ప్రజలు కన్నీరు మున్నీరయ్యారు. భాగ్యమ్మకి ఒక కొడుకు ఉన్నారు.

**భాగ్యమ్మ అంత్యక్రియలకు హాజరైన ఎమ్మెల్సీ**

హైదరాబాద్‌లోని రష్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతిచెందిన లక్ష్మాపూర్ గ్రామ సర్పంచ్ భాగ్యమ్మ అంత్యక్రియలకు ఆమె స్వగృహంలో సీఎం కేసీఆర్ రాజకీయ కార్యదర్శి ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాగ్యమ్మ రెండు పర్యాయాలు సర్పంచ్‌గా పనిచేసి లక్ష్మాపూర్ గ్రామానికి ఎనలేని సేవలు అందిచారన్నారు. ఆమె అనారోగ్యంతో మరణించడం బాధాకరమని సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నాగులు, నిజాంపేట్ జెడ్పిటీసీ పంజా విజయ్, సర్పంచ్‌లు శివప్రసాద్, నర్సింహారెడ్డి, శ్యామ్, సురేష్‌నాయక్, ఉప సర్పంచ్ మల్లేష్ యాదవ్, తెలంగాణ ముదిరాజ్ సంఘం కార్యదర్శి పుట్టి అక్షయ్, గ్రామపార్టీ అధ్యక్షులు సిద్దిరాములు, పార్టీ నాయకులు దేవేందర్‌రెడ్డి, లక్ష్మాపూర్ గ్రామ నాయకులు మైసా గౌడ్, రాహుల్, మహేందర్, రామస్వామి, రాహుల్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వృద్దురాలి మృతి

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పోందుతూ వృద్దురాలు మృతి చెందినట్లు చిన్నశంకరంపేట ఎస్ఐ సుభాష్ గౌడ్ బుధవారం తెలిపారు. మండల పరిధి సంగాయిపల్లి గ్రామానికి చెందిన పెండ వెంకమ్మ(60) 20వ తేది నాడు సంగాయపల్లి వద్ద ఆటో ఎక్కి తన కూతురు వద్దకు వెళ్తుండగా వారు ప్రయాణిస్తున్న ఆటో గజగట్లపల్లి శివారులో బోల్తాపడటంతో అందులో ప్రయాణిస్తున్న వెంకమ్మ తీవ్రంగా గాయపడింది. చికిత్స నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించగా అక్కడ పరిస్థితి విషమించడంతో భాగ్యనగరంలోని గాంధి ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పోందుతూ మరణించిట్లు ఎస్ఐ తెలిపారు. కూతురు యాదమ్మ ఫిర్యాదు మెరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.


ప్రచారం చేస్తున్న టిఆర్ఎస్ రాష్ట్ర యూత్‌వింగ్ ఉపాధ్యక్షుడు జుబేర్

## మునుగోడులో టిఆర్ఎస్‌దే విజయం

**ములుగు, అక్టోబర్ 26(ప్రభాతవార్త):** టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే మునుగోడు అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తాయని ఆ పార్టీ రాష్ట్ర యూత్‌వింగ్ ఉపాధ్యక్షుడు జుబేర్ పేర్కొన్నారు. మునుగోడు నియోజకవర్గం లెంకలపల్లి గ్రామంలో బుధవారం టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా జుబేర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలకు టిఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటా అందుతున్నాయని, ముఖ్యంగా నల్లగొండ జిల్లాను ఫ్లోరైడ్ రహిత జిల్లాగా మార్చిన ఘనత ఒక్క కెసిఆర్‌తోనే సాధ్యమైందని, బిజెపి, కాంగ్రెస్ నాయకులు ఎన్ని మాయమాటలు చెప్పినా నమ్మవద్దని ఆయన సూచించారు. ఆయన వెంట వాగునూతి మహేష్‌యాదవ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మునుగోడులో కాంగ్రెస్ అభ్యర్థి విజయం ఖాయం


మునుగోడులో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**జగదేవ్‌పూర్, అక్టోబర్ 26 (ప్రభాతవార్త):** మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి విజయం సాధించడం ఖాయమని ఆ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు బి.మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు పిట్టల నర్సింలు ధీమా వ్యక్తం చేశారు. బుధవారం కాంగ్రెస్ నాయకులు మునుగోడులో పాల్గొని వినూత్న రీతిలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మునుగోడులోని పొలాల్లో పనిచేస్తున్న మహిళలను కోరారు. మునుగోడులో అన్నివిధాలా అభివృద్ధి చేసింది కాంగ్రెస్ పార్టీయే అని, ప్రస్తుతం తెరాస ప్రభుత్వం మునుగోడులో ఎలాంటి అభివృద్ధి చేయలేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో జగదేవ్‌పూర్ మండల సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ అన్నెపు దాసు, చాట్లపల్లి మాజీ ఎంపిటిసి సావిత్రినర్సింలు, నాయకులు గ్యార రతన్ తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడులో టిఆర్ఎస్ పార్టీ విజయం ఖాయం


మాట్లాడుతున్న ఎంపిపి, జెడ్పిటిసిలు

**మర్కుక్, అక్టోబర్ 26 (ప్రభాతవార్త):** మునుగోడు నియోజకవర్గంలోని లెంకలపల్లి గ్రామంలో మర్కుక్ మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు పాండు గౌడ్, జెడ్పిటిసి మంగమ్మరాంచంద్రం, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ బాలరాజులు బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలువడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. లెంకలపల్లి గ్రామంలో ఏ ఇంటికి వెళ్లి ఓటు అభ్యర్థించినా టిఆర్ఎస్‌కే ఓటు వేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ పత్తి బాబు, నాయకులు మహేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలి : ఎంపిపి కూర మాణిక్యరెడ్డి


మాట్లాడుతున్న ఎంపిపి మాణిక్యరెడ్డి

**చిన్నకోడూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త:** కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని ఎంపిపి కూర మాణిక్యరెడ్డి అన్నారు. బుధవారం ఎంపిడిఓ కార్యాలయంలో సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, ఐకెపి సెంటర్ల ప్రతినిధులకు బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానకాలం పంట ధాన్యం సేకరణ ఎలాంటి సమస్యలు లేకుండా రైతుల నుంచి తీసుకోవాలన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా సిఎం కెసిఆర్ ముందుకు సాగుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణశర్మ, ప్రజాప్రతినిధులు కాముని ఉమేష్‌చంద్ర, ఇట్టబోయిన శ్రీనివాస్, నముండ్ల రామచంద్రం,మేడికాయల వెంకటేశం, ములకల కనకరాజు, బొడిగే సదానందం గౌడ్, కొండం రవీందర్‌రెడ్డి, మద్దికుంట నవీన్, గాజుల బాబు, సింగిరెడ్డి విజయలక్ష్మి, ఎపిఎం మహిపాల్, వీవో లీటర్లు, సీసీలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**-శివసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి మల్లిఖార్జునరెడ్డి**

**హుస్నాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త :** హుస్నాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా వరి కోతలు మొదలై పది రోజులు దాటుతుందని, ఇటీవల అధికారులు ఈ నెల 22 నుండే కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామని చెప్పి కాలయాపన చేస్తున్నారని శివసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి అయిలేని మల్లిఖార్జునరెడ్డి మండిపడ్డారు.బుధవారం ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని మార్కెట్ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో దళారులు రైతులు పండించిన ధాన్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి దోపిడి చేస్తున్నారన్నారు. వెంటనే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతులు నష్ట పోకుండా చూడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతులు గొర్ల కొమురయ్య, భయ్యన్న, సాంబరాజు, నరసింహులు, లింగారెడ్డి పాల్గొన్నారు.


వినతి పత్రం అందిస్తున్న నాయకులు

# అభివృద్ధిలో అగ్రగామిగా గజ్వేల్ : ఎమ్మెల్సీ

**గజ్వేల్, అక్టోబర్ 26 (ప్రభాతవార్త):**
రాష్ట్రంలోనే అభివృద్ధిలో అగ్రగామిగా గజ్వేల్ నిలిచిందని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని తూప్రాన్ రోడ్డు నుంచి సంగుపల్లి వరకు బట్టర్‌ప్లై లైట్ల ఏర్పాటుకు మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి ఆధ్వర్యంలో భూమిపూజచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశీస్సులతో, మంత్రి హరీశ్‌రావు అండదండలతో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ప్రజలందరికీ మౌలిక సదుపాయాలు కల్పించడంలో భాగంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా బట్టర్‌ప్లై లైట్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, అందుకు అనుగుణంగా మున్సిపల్ పాలకవర్గం, సిబ్బంది తగు చర్యలు తీసుకుంటుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విద్యాధర్, వైస్ చైర్మన్ జకియొద్దీన్, కౌన్సిలర్లు బబ్బూరి రజితగౌడ్, కూరాకుల శ్రీనివాస్, గోపాల్‌రెడ్డి, అల్వాల బాలేష్, బొల్లిపల్లి బాలమణిశ్రీనివాస్‌రెడ్డి, బొగ్గుల చందు, తలకొక్కుల భాగ్యలక్ష్మిదుర్గాప్రసాద్, కో-ఆప్షన్ సభ్యులు షరీఫాఉమర్, గంగిశెట్టి రాజు, 7వ వార్డు అధ్యక్షుడు నరేష్, నాయకులు రజియా, శిలసారం ప్రవీణ్, సంగుపల్లి గ్రామస్తులు, నాయకులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


బట్టర్‌ప్లై లైట్ల ఏర్పాటుకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

## ఆరోగ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం హోమియోపతి వైద్యం : డాక్టర్ ఉమేష్

**ములుగు, అక్టోబర్ 26 (ప్రభాతవార్త):** ఆరోగ్య సమస్యలు తలెత్తిన వారికి హోమియోపతి వైద్యం ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందని, హోమియోపతి వైద్య సేవలు ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని హంస హోమియోపతి ఆసుపత్రి డైరెక్టర్, డాక్టర్ ఉమేష్ పేర్కొన్నారు. బుధవారం తునికిబొల్లారం గ్రామంలో హంస హోమియోపతి ఆసుపత్రి పరిశోధన సంస్థ డైరెక్టర్లు డాక్టర్ ఉమేష్, పద్మజల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించగా డాక్టర్ పుష్పలత పర్యవేక్షణలో మెడికల్ కేస్ స్టడీలో హంస హోమియోపతి వైద్య విద్యార్థులు ప్రతి ఇంటికి వెళ్ళి వారి ఆరోగ్య, శారీరక, మానసిక సమస్యలు అడిగి తెలుసుకొని గ్రామంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరంలో చికిత్సలు నిర్వహించారు. ఇందులో భాగంగా సుమారు 60 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేసి ఆరోగ్య రక్షణ పద్ధతులను వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మనీషా, కళాశాల ఉపాధ్యాయ బృందం డాక్టర్లు అస్మా, శ్వేతల్, సాయి, శృతిలు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి ఖోఖో క్రీడల్లో రాణించాలి

**పిఎసిఎస్ డైరెక్టర్ భూమయ్య**

**జగదేవ్‌పూర్, అక్టోబర్ 26 (ప్రభాతవార్త):** జాతీయ స్థాయి ఖోఖో క్రీడల్లో క్రీడాకారులు సత్తా చాటి తెలంగాణకు మంచి పేరు తీసుకురావాలని పిఎసిఎస్ డైరెక్టర్ భూమయ్య అన్నారు. బుధవారం తీగుల్ గ్రామంలో నిర్వహిస్తున్న ఖోఖో జాతీయ స్థాయి శిక్షణ శిబిరాన్ని ఆయన సందర్శించి క్రీడాకారులకు చేయూతనందించేందుకు ఖర్చుల నిమిత్తం రూ.10వేలను పిఈటి రవికుమాంకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయస్థాయి శిక్షణ శిబిరం తమ గ్రామం తీగుల్‌లో ఏర్పాటుచేయడం సంతోషించదగ్గ విషయమని, శిక్షణ పొందిన విద్యార్థులు జాతీయస్థాయిలో ఖోఖో టోర్నీలో గెలుపొంది తెలంగాణ రాష్ట్రానికి గుర్తింపు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటకర్ణాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

**-యువజన విభాగం మండల అధ్యక్షులు దర్జి రాజు**

**కొల్చారం, అక్టోబర్ 26 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీతోనే భవిష్యత్తు అని ఆ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు దర్జి రాజు అన్నారు. బుధవారం సంగాయిపేట గ్రామంలో దర్జి రాజు ప్రభాతవార్తతో ప్రత్యేకంగా మాట్లాడారు. నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని దర్జి రాజు పిలుపునిచ్చారు. 2023లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే ఖాయమని, నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అన్నివర్గాలకు సముచిత న్యాయం జరుగుతుందన్నారు. ఎనిమిది సంవత్సరా ల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు.

## అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న

**మున్సిపల్ చైర్మన్ రాజమౌళి**

**గజ్వేల్, అక్టోబర్ 26 (ప్రభాతవార్త):** అన్నదానం మహాదానం అని, అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి అన్నారు. అమావాస్య అన్న ప్రసాద వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం ఇందిరాపార్కు చౌరస్తా వద్ద 300 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ అమావాస్య రోజున అన్నదానం నిర్వహిస్తే పుణ్యం లభిస్తుందని, పితృదేవతలకు శాంతి కలుగుతుందని, ప్రతినెల అమావాస్య రోజున నిర్విరామంగా నిర్వహిస్తున్న ఆర్యవైశ్య నాయకులు అభినందనీయులు అని అన్నారు. కార్యక్రమంలో నాచారం డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, కిరాణా వర్తకసంఘం అధ్యక్షుడు సిద్ది బిక్షపతి, కైలాస ప్రశాంత్, అయిత సత్యనారాయణ, దొంతుల సత్యనారాయణ, గందె సంతోష్, లక్ష్మణ్, ఆర్యవైశ్య నాయకులు, నేతి ధనలక్ష్మి, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.


మున్సిపల్ చైర్మన్‌ను సన్మానిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు


మంత్రి హరీశ్‌రావుతో ఎక్కల్‌దేవ్ కనకయ్య

## మంత్రి హరీశ్‌రావును కలిసిన ఎక్కల్‌దేవ్ కనకయ్య

**గజ్వేల్, అక్టోబర్ 26 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని టిఆర్ఎస్ పార్టీ 4వ వార్డు అధ్యక్షుడు ఎక్కల్‌దేవ్ కనకయ్య బుధవారం రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావును ఆయన స్వగృహంలో కలిశారు. ఈ సందర్భంగా కనకయ్య మాట్లాడుతూ మంత్రి హరీశ్‌రావుకు దీపావళి పండుగ సందర్భంగా కలిసినట్లు తెలిపారు. మునుగోడు నియోజకవర్గంలో జరుగుతున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు. సిఎం కెసిఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాల వల్లే మునుగోడులో అభ్యర్థి గెలుస్తున్నారన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసమే నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఆయన వెంట టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కల్యాణ్‌కార్ నర్సింగరావు ఉన్నారు.

## తెరుచుకున్న వనదుర్గ మాత ఆలయం

**పాపన్నపేట, అక్టోబరు 26, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గ భవాని మాత ప్రధాన ఆలయంలో అమ్మవారిని దర్శించుకునే అవకాశాన్ని ఆలయ కమిటీ బాధ్యులు కల్పించారు. ఆలయం ముందు నుంచి మంజీర నీరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ప్రధాన ఆలయంలో పూజా కార్యక్రమాలకు స్వస్తి పలికి రాజగోపురంలో ఉత్సవ విగ్రహానికి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ వచ్చిన విషయం పాఠకులకు విధితమే. ఆలయం ముందు నుంచి మంజీరా నీటి ప్రవాహం తగ్గడంతో ప్రధాన ఆలయంలో పూజా కార్యక్రమాలను పునఃప్రారంభించి భక్తులకు దైవదర్శనానికి అవకాశం కల్పించారు. బుధవారం తెల్లవారు జాము ఆలయంలో అమ్మవారికి అభిషేకం పూజా కార్యక్రమాలునిర్వహించి రంగురంగు పూలతో అందంగా అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మంగళవారం సూర్య గ్రహణాన్ని పురష్కరించుకుని ఆలయం మూసి వేసిన విషయం పాఠకులకు విధితమే. బుధవారం ఆలయంలో సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులు ప్రధాన ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అమ్మవారి దర్శనానికి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటి చైర్మన్ బాలాగౌడ్, ఇఓ సారాశ్రీనివాస్ ఆలయ సిబ్బందితో కలిసి తగు ఏర్పాట్లు చేశారు.

## యువత స్వయం ఉపాధిపై మొగ్గు చూపాలి

**మర్కుక్, అక్టోబర్ 26 (ప్రభాతవార్త):** నిరుద్యోగ యువత స్వయం ఉపాధిపై మొగ్గు చూపాలని టిఆర్ఎస్ మండల బిసిసెల్ అధ్యక్షుడు మేకల కనకయ్యముదిరాజ్ తెలిపారు. మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన లక్కీ బిర్యానీ సెంటర్‌ను సర్పంచ్ భాస్కర్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు స్వామి, వెంకటేష్, కిషోర్, రవి, నిర్వాహకులు కొంతం ప్రభాకర్, మహేష్, కర్ణాకర్, గణేష్, సుధాకర్, స్వామి, శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి : డిఇవో

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త:** విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేలా ఉపాధ్యాయులు కృషిచేయాలని డీఈవో రమేష్‌కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధి కోర్విపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసి)లో భాగంగా పాఠశాలలో ఆయన విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకు చదువుపై ఆసక్తి కలిగించేలా బోధన ఉండాలని, పాఠశాలలో మౌలిక వసతులను కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట మండల విద్యాధికారి యాదగిరి, ఉపాధ్యాయులు ఉన్నారు.


కోర్విపల్లిలోని పాఠశాలలో రికార్డులను తనిఖీచేస్తున్న డీఈవో రమేష్‌కుమార్

# మంత్రులకు ఎమ్మెల్యే రఘునంధన్‌రావు క్షమాపణ చెప్పాలి

**మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనిత**

**దుబ్బాక, అక్టోబర్ 26, ప్రభాతవార్త:**
మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా దుబ్బాక ఎమ్మెల్యే రఘునంధన్‌రావు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌లను అసభ్య పదజాలంతో దూషించడంతో దుబ్బాక టీఆర్ఎస్ శ్రేణులు మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనిత, కౌన్సిలర్లు ఇల్లెందుల శ్రీనివాస్, బత్తుల స్వామి, ఆస యాదగిరి, ఆస సులోచన, దేవుని లలిత, నంద్యాల శ్రీజా, దీవిటి కనకయ్యలు, నాయకులు బండి రాజు, గన్నె భూంరెడ్డి, చెక్కపల్లి పద్మయ్య, గుండెల్లి ఎల్లా రెడ్డి, పల్లె రామాస్వామి గౌడ్, గోనెపల్లి సంజీవ్ రెడ్డి, అధిక బాలకిషన్ గౌడ్, నాయకులు ఎమ్మెల్యే రఘునంధన్ రావుపై ఒక్కసారిగా విరుచుకు పడ్డారు. ఎమ్మెల్యే వెంటనే మంత్రులు హరీష్ రావుకి, కేటీఆర్‌కి బహిరంగంగా క్షమాపన చెప్పాలని డిమాండ్ చేస్తూ దుబ్బాక బస్టాండ్ వద్ద రాఘునంధన్‌రావు దిష్టి బొమ్మను మంగళవారం దహనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దుబ్బాకలో జరిగిన ఉప ఎన్నికల్లో అబద్దపు మాటలతో గెలిచిన ఎమ్మెల్యే రఘునంధన్ రావు దుబ్బాకలో ఒరగ బెట్టింది ఏమి లేదని, మాటలు తప్ప నియోజకవర్గంలో ఎక్కడ ఏ ఒక్క పనిచేసిన దాఖలు లేదన్నారు. కన్నతల్లికి అన్న పెట్టనోడు పిన్న తల్లికి బంగారు గాజులు చేపిస్తాను అన్నట్టుగా దుబ్బాకలో అభివృద్ధి చేయలేని ఎమ్మెల్యే మునుగోడును అభివృద్ధి చేస్తామని హామిలు ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రఘునందన్ రావు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని లేక పోతే దుబ్బాక నియోజకవర్గంలో నిన్ను ఎక్కడ తిరగనీయబోమని అడుగడుగున అడ్డుకుంటామన హెచ్చరించారు. తక్షణమే మంత్రులకు బహిరంగంగా క్షమాపన చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలను రెచ్చగొట్టె విధంగా మాట్లాడడం సరికాదని, ప్రజాసౌమ్యం బద్దంగా మాట్లాడాలి తప్ప నోరు ఉందని ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతే ప్రజలు సహించ బోరన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే దిష్టిబొమ్మను దహనం చేస్తున్న టీఆర్ఎస్ నాయకులు


సిఎం సహాయ నిధి చెక్కును అందిస్తున్న మంత్రి హరీష్‌రావు

## సిఎం సహాయ నిధి పేదలకు వరం : మంత్రి

**సిద్దిపేట రూరల్, ప్రభాతవార్త ప్రతినిధి :**
సిఎం సహాయ నిధి పేదలకు వరంలాంటిదని మంత్రి హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట రూరల్ మండల ం పుల్లూరు గ్రామానికి చెందిన రామగల్ల రజిత ప్రమాదానికిగురై నిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. వైద్యం కోసం అర్థికంగా ఇబ్బంది పడుతన్న రజిత విషయం తెలుసుకున్న సర్పంచ్ నరేష్‌గౌడ్ విషయాన్ని మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే మంత్రి హరీష్‌రావు సిఎం సహాయ నిధి నుంచి రూ. లక్ష ఎల్ఓసీ మంజూరు చేయించి రజిత అరోగ్యానికి అండగా నిలిచారు. రజితకు ఎలాంటి అవసరం ఉన్న అండగా ఉంటానని మంత్రి భరోసా ఇచ్చారు. ఈ మేరకు హైదారాబాద్‌లోని మంత్రి నివాసంలో లక్ష ఎల్ఓసీ మంజూరు పత్రాన్ని గ్రామ సర్పంచ్ అధ్వర్యంలో కుటుంబ సభ్యులకు అందించారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

**తొగుట, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** మెదక్ ఎంపి, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్‌రెడ్డి సహకారంతో పేద కుటుంబాలకు అండగా ఉంటామని ఆ పార్టీ మండల అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి అన్నారు. మండలంలోని తుక్కాపూర్ గ్రామ వార్డు సభ్యుడు రవి తండ్రి ఎల్లయ్య గుండెపోటుతో మృతిచెందగా బాధిత కుటుంబీకులను బుధవారం పరామర్శించారు. అలాగే గ్రామ పంచాయతీ సిబ్బంది బాపమ్మ అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబీకులను పరామర్శించారు. అనంతరం ఎంపి ప్రభాకర్‌రెడ్డి అదేశాల మేరకు బాధిత కుటుంబీకులకు అర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చెరుకు లక్ష్మారెడ్డి, రాజయ్య, కనకయ్య, కర్ణాకర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి


ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ఎంపిపి, టిఆర్ఎస్ నేతలు

**చిన్నకోడూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** నాబార్డ్ సహకారంతో చిన్నకోడూరులో ఐఆర్డిఎస్ స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తున్న మగ్గం వర్క్, ఫ్యాబ్రిక్ పెయింటింగ్ శిక్షణ కార్య క్రమాన్ని ఎంపిపి కూర మాణిక్యరెడ్డి, టిఆర్ఎస్‌నాయకుల రాధాకృష్ణశర్మ, నాబార్డ్ డెవలప్‌మెంట్ మేనేజర్ శశిల్ తిమోతి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి శిక్షణ ఎంతో మేలు చేస్తుందన్నారు. కార క్రమంలో సర్పంచ్ ఉమేష్‌చంద్ర, ఏపీఎం మహిపాల్, సంస్థ డైరెక్టర్ రాజలింగం, సీసీ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

**మిరుదొడ్డి, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని రామాలయం సమీపంలో దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు కృషితో బిజెపి మండల అధ్యక్షులు దేవరాజు ఆధ్వర్యంలో మండల పరిధిలోని 10 గ్రామాలకు చెందిన 19 లబ్ధిదారులకు రూ.270500 సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు దేవరాజు మాట్లాడుతూ ఎమ్మెల్యే రఘునందన్‌రావు పేదల అభ్యున్నతే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారన్నారు. నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చిన ముందుండి పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మొగుళ్ల మల్లేశం, తోట భూపాల్‌రెడ్డి, సదానందరెడ్డి, సాయిగౌడ్, స్వామి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రవల్లిలో పశువైద్య శిబిరం


పశువులకు టీకా వేస్తున్న జిల్లా పశుసంవర్థక శాఖ జాయింట్ డైరెక్టర్

**మర్కుక్, అక్టోబర్ 26 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామంలో జిల్లా పశుసంవర్థక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జగత్‌కుమార్ రెడ్డి, మండల పశువైద్యాధికారి రాకేశ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 96 ఆవులకు, 42 గేదెలకు వ్యాక్సినేషన్ వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం పశువులకు వ్యాధి నివారణకై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ భాగ్యబిక్షపతి, నాయకులు వెంకట్‌రెడ్డి, వార్డు సభ్యులు నవీన్, వైద్య సిబ్బంది మధుర, అరుణ్, గోపాలమిత్ర సిబ్బంది రవి, రైతులు పాల్గొన్నారు.

## నాగంగౌడ్‌ను పరామర్శించిన ఎమ్మెల్సీ

**గజ్వేల్, అక్టోబర్ 26 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని టిఆర్ఎస్ పార్టీ నేత నక్క రేగొండ తండ్రి నాగంగౌడ్ కొన్ని రోజులుగా లక్ష్మక్కపల్లిలోని ఆర్‌విఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి బుధవారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని రేగొండను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని అన్నారు. త్వరగా నాగంగౌడ్ ఆరోగ్యం కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట ఏఎంసి డైరెక్టర్ చీలసారం ప్రవీణ్ తదితరులు ఉన్నారు.


నాగంగౌడ్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

## పాము కాటుతో మహిళ మృతి

**ములుగు, అక్టోబర్ 26 (ప్రభాతవార్త):**
ములుగు మండలం నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బొమ్మ లక్ష్మి(27) భర్త మహేష్‌తో కలిసి మేకలను కాచుకుంటూ జీవనం కొనసాగించేవారు. రోజుమాదిరిగానే బుధవారం మేకల కాపు కోసం భార్యభర్తలు ఇద్దరు నాగిరెడ్డిపల్లి గ్రామ పెద్ద చెరువు సమీపంలోకి వెళ్లారు. అక్కడ బొమ్మ లక్ష్మికి పాము కాటు వేయడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లింది. వెంటనే గమనించిన భర్త మహేష్ ఆమెను సమీపంలో ఉన్న లక్ష్మక్కపల్లి ఆర్‌విఎం ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స చేస్తున్న సమయంలో ఆమె మృతిచెందింది. మృతురాలికి కూతురు, కొడుకు ఉన్నారు. లక్ష్మి మృతితో నాగిరెడ్డిపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



మిర్జాపూర్ పిహెచ్‌సిలో ఎన్‌సిడి కిట్‌ను అందజేస్తున్న డాక్టర్ దృశ్యం

## రోగులకు ఎన్‌సిడి కిట్ల పంపిణీ

**న్యాల్‌కల్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** బిపి, క్యాన్సర్, డయాబెటిక్ వ్యాధులతో అవస్థలు పడుతున్న రోగులకు మందు బిళ్లల (ఎన్‌సిడి కిట్) పంపిణి కార్యక్రమం ప్రారంభం అయింది. నాన్ కమ్యూనికేబుల్ డిజీస్ (ఎన్‌సిడి) కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన న్యాల్‌కల్‌తో పాటు మండలంలోని మిర్జాపూర్(బి) గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ఆయా గ్రామాల్లోని ప్రజలకు కిట్లను పంపిణి చేస్తున్నార. ఇంత వరకు ఆయా గ్రామాల్లోని రోగులకు 104 వాహనంలో వచ్చి మందు బిళ్లలను అందించే వారు 104 వాహనం రద్దు కావడంతో ప్రజలకు గ్రామానికి చేరుకుని కిట్లను పంపిని చేసే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. బుధవారం మండలంలోని రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు కిట్లను పంపిణి చేశారు. ఆయా కార్యక్రమాల్లో పిహెచ్‌సి డిక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రైడెంట్ జేఏసి అధ్యక్షులుగా రాములు



ట్రైడెంట్ చక్కర కర్మాగార జేఏసి అధ్యక్షులు రాములను అభినందిస్తున్న కార్మికుల దృశ్యం

**జహీరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** మండలంలోని కొత్తూర్(బి) గ్రామంలోని ట్రైడెంట్ చక్కర కర్మాగార జేఏసి అధ్యక్షులుగా హుగ్గెల్లి రాములును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం కర్మాగార ఆవరణలో సిఐటియు, హెచ్ఎంఎస్ సంఘాల కార్మికులు సమావేశం అయి టిఆర్ఎస్ నాయకులు హుగ్గెల్లి రాములును కర్మాగార కార్మిక యూనియన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ కార్మిక హక్కుల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని హామి చేశారు. కార్యక్రమంలో సిఐటియు, హెచ్ఎంఎస్ యూనియన్ ప్రతినిధులు, నాయకులు రాజరత్నం, యూసుఫ్, రాజశేఖర్, శంకర్, జగదీశ్వర్, అలిగే రాజు, నాగేశ్వర్‌పాటిల్, తుకారాం, బి తుకారంలతో పాటు మహీంద్రా, ఎంఆర్ఎఫ్ కర్మాగారాల ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## సదరు ఉత్సవాలను విజయవంతం చేయండి

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 26,(ప్రభాతవార్త):**
వచ్చే నెల 1వ తేదిన నిర్వహిస్తున్న సదరు ఉత్సవాలను విజయవంతం చేయాలని అఖిల భారత యాదవ మహాసభ సంఘం మండల అధ్యక్షుడు కొండి యాదయ్య అన్నారు. బుధవారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాలలో గల కురుమ యాదవులు షాద్‌నగర్ పట్టణంలో నిర్వహిస్తున్న సదరు పండుగ ఉత్సవాల్లో పాల్గొనాలని తెలిపారు. ప్రతి సంవత్సరం ఎంతో ఘనంగ జరుపుకునే సదరు ఉత్సవాలలో మండల నుంచి యాదవులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ సంఘం మండల కార్యదర్శి మల్లేష్, సర్పంచ్ శివమౌళి, పాండు, రవి, శ్రీనివాస్, బాల్‌రాజు, ధశరథం, తదితరులు పాల్గొన్నారు.

## మొగ్గులవంపులో సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**యాచారం, అక్టోబర్ 26 ప్రభాతవార్త**
మండల పరిధిలోని మొగ్గులవంపు గ్రామంలో నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనుల పూజా కార్యక్రమాన్ని ఎంపిపి కొప్పు సుకన్య భాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణానికి తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సిసి రోడ్ల నిర్మాణంతో గ్రామాల్లో ప్రజల కష్టాలు తీరుతాయన్నారు.కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, సర్పంచ్ ముదిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఎంపీవో ఉమారాణి, ఏఈ ఉస్మాన్,కార్యదర్శి తిరపతయ్య,వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధి పై దృష్టి సారించాలి

**-చేవెళ్ల సహకార సంఘం ఛైర్మన్ దేవర వెంకట్ రెడ్డి**

**చేవెళ్ల, అక్టోబర్ 26, ప్రభాతవార్త :**
యువత స్వయం ఉపాధి, అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల సహకార సంఘం ఛైర్మన్ దేవర వెంకట్ రెడ్డి సూచించారు.బుధవారం చేవెళ్ల మండల కేంద్రంలో సివిల్ ఇంజనీర్ సీ. కర్ణాకర్ రెడ్డి, ఏర్పాటు చేసిన ఎస్వి అసోసియేట్ డిజైనింగ్, ప్లానింగ్ కార్యాలయంను ప్రారంభించారు. ఈ సందర్భంగా చేవెళ్ల సహకార సంఘం ఛైర్మన్ దేవర వెంకట్ రెడ్డి మాట్లాడుతూ చేవెళ్లలో దిన దినం అభివృద్ధి చెందుతున్న తరుణంలో నూనతంగా నిర్మించే గృహనిర్మాణాలకు, కార్యాలయాలకు, మేరుగైన సేవలందించ నున్నారన్నారు, చదువుకున్న యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆదారపడకుండా స్వయం ఉపాధిలను ఏర్పాటుచేసుకోవాలన్నారు, ప్రయివేట్ రంగాల్లో వ్యాపారాలను, ఏర్పాటుచేసుకోని ఆ విధంగా ఎదుగాలన్నారు. ఈ కార్యక్రమంలో ముడిమ్యాల సహకార సంఘం ఛైర్మన్ గోనే ప్రతాఫ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యాక్షుడు ఆగిరెడ్డి, జిల్లా సర్పంచ్‌ల సంఘం మాజి అధ్యక్షులు రెడ్డిశెట్టి మధుసుదన్ గుప్త, సొసైటీ డైరెక్టర్ మధుసుదన్ రెడ్డి, ముడిమ్యాల మాజి సర్పంచ్ పడాల ప్రభాకర్, పాల్గోన్నారు.

## జోడో యాత్రకు కార్యకర్తలు సిద్ధం కావాలి

**-చేగూరులో పిలుపునిచ్చిన పార్టీ అధ్యక్షుడు రాజశేఖర్**

**నందిగామ అక్టోబర్26,ప్రభాతవార్త :**
దేశాన్ని ఎకతాటిపైకి తెచ్చి,మతోన్మాద శక్తుల నుండి కాపాడడం కోసం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్రను విజయవంతం చేయడానికి కాంగ్రెస్ కార్యకర్తలంతా సన్నదం కావాలని చేగూరు కాంగ్రెస్ పార్టీ గ్రామకమిటీ అధ్యక్షుడు గునుగుర్తి రాజశేఖర్ పిలుపునిచ్చారు.ఈ నెల 29-30వ తేదిలలో రాహుల్ గాంధీ నందిగామ మండలంలో అడుగిడుతున్న నేపథ్యంలో జోడోయాత్ర విజయవంతం చేయడం కోసం చేగూరులో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ధరూర్ సతీష్ పాటెల్,సింగిల్ విండో డైరెక్టర్ మర్రెడ్డి, మంకాల శ్రీశైలం,కావలి భీమయ్య,ఆవుల శివ,బాల్ రాజు,అరవింద్, మరాల అంజనేయులు,మహేష్ ఉన్నారు.

### ప్రజలకు ముఖ్యమైన సందేశం కోసం ట్రూకాలర్ నూతన ప్రచారం

నగరంలో కమ్యూనికేషన్స్ వేదికగా నిలుస్తున్నట్రూకాలర్ ముఖ్యమైన సందేశాన్ని తెలియజేయడానికి సరికొత్త ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ ప్రచారం ప్రజల నిజమైన స్వభావాన్ని వర్ణిస్తుంది. నగరాల్లో నివసించే వారికే కాదు దేశంలోని చిన్నపట్టణాల్లో ఉండేవారికి కూడస్మార్ట్‌ఫోన్‌అంతే ప్రధానమైన సాధనమనే విషయం మాకుతెలుసు. ప్రతి ఒక్కరూ అవాంచిత కమ్యూనికేషన్స్ ముప్పునుంచి రక్షణ పొందాలని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆ సంస్థచీప్ కరికృష్ణ మూర్తి మాట్లాడుతూ మనం ఆచరించే పద్ధతులు సంప్రదాయాల న్నీ కూడ మన బలమైన నమ్మకాలకు ప్రతీకలు భారతీయ సంస్కృతి బలంగా వేళ్లనూకొనిపోయింది.

# మునుగోడులో ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం



మునుగోడులో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి దృశ్యం



ఎమ్మెల్యేతో కలిసి మునుగోడులో ప్రచారం చేస్తున్న కార్మిక నేత వరప్రసాద్‌రెడ్డి

**పటాన్‌చెరువు, అక్టోబరు 26, ప్రభాతవార్త:** నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికలను పురస్కరించుకుని పటాన్‌చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. నియోజకవర్గంలోని చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 1, 13 వార్డులను పటాన్‌చెరువు శాసన సభ్యులకు ప్రచారానికై ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కేటాయించిన విషయం పాఠకులకు విధితమే. ప్రచారంలో భాగంగా బుధవారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. మునుగోడు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం మతతత్వ రాజకీయాలకు చరమగీతం పాడాల్సిన అవసరం ఉందని, అందుకు టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో శాసన సభ తలుపులు తట్టేలా తీర్పు ఇవ్వాలని ప్రజలకు ఎమ్మెల్యే సూచిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, చేపడుతున్న అభివృద్ధి పనులకు ప్రజలకు వివరిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం చేనేత రంగంపై జిఎస్‌టి విధించి చేనేత కార్మికుల నడ్డి విరిగేలా చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.

### మునుగోడులో కార్మిక నేత ప్రచారం

నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవ ర్గ శాసన సభ ఉప ఎన్నికల్లో పటాన్‌చెరువు కార్మిక నాయకులు వి వరప్రసాద్‌రెడ్డి టిఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకోసనం బుధవారం ప్రచారం నిర్వహించారు. పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డితో కలసి ఇంటింటికి వెళ్లి టిఆర్ఎస్‌కు మద్దతు ప్రకటించాలని ప్రజలకు వినతి చేశారు. మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో టిఆర్ఎస్ ప్రచారం ముమ్మరంగా సాగుతోందని వరప్రసాద్‌రెడ్డి వివరించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ యువ నాయకులు జంగిరెడ్డి, నాగిరెడ్డి, సురేష్, మధు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై దృష్టి సారించండి

**ఈ నెల 31లోగా వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి**
**ఈ నెల 31లోగా ఆధార్ సీడింద్ పూర్తి కావాలి**
**జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్**



వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, పక్కన జెసిలు, తదితరులు

**సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 26, ప్రభాతవార్త:** ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాలపై ఆయా శాఖల అధికారులందరూ ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయం నుండి జిల్లా, డివిజన్, మండలస్థాయి అధికారులకు వీడియోకాన్ఫరెన్స్ ద్వారా వరి కొనుగోలు కేంద్రాలు, పోడు భూములు, ఆధార్ అనుసంధానం, అంగన్వాడీ డే ధరణి, తదితర విషయాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై పంచాయతీ స్థాయి అధికారులకు మొదలు జిల్లా స్థాయి అధికారుల వరకు దృష్టి సారించాలన్నారు. అలక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయా అధికారులందరూ బాధ్యతగా పనిచేయాలన్నారు. ఇటీవల జరిగిన జిల్లా ప్రజా పరిషత్ సమావేశంలో పలువురు ప్రజాప్రతినిధుల నుండి వివిధ శాఖలపై వచ్చిన పిటిషన్స్‌కు సంబంధించి యాక్షన్ టేకెన్ రిపోర్టు ఇవ్వాలని ఆయా అధికారులకు ఆదేశించారు. అంగన్వాడి డే నిర్వహించడంలో ఆయా అనుబంధ శాఖల భాగస్వామ్యంతో మంచి ఫలితాలు వస్తున్నాయని అన్నారు. దళితబంధు లబ్ధిదారుల ఆర్థిక అభివృద్ధికి కావాల్సిన సహకారాన్ని ఆయా అధికారులు అందించాలని సూచించారు. జిల్లా అభివృద్ధికి అన్ని స్థాయిల అధికారులు అంకితభావంతో పనిచేయాలని కోరారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ రాజర్షి షా, వీరారెడ్డి, డిఆర్ఓ రాధికారమణి, జెడ్పీ సీఈవో ఎల్లయ్య, డిఆర్‌డిఓ పిడి శ్రీనివాసరావు, ఆయా శాఖల అధికారులు, డివిజన్లు, మండలాల నుండి ఆయా అధికారులు, ఎంపీడీవోలు, తాహాసిల్దార్లు, పంచాయతీ సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న ఏసిపి కృష్ణప్రసాద్

## దోపిడికి పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

**రూ. 3 లక్షల 48 వేలు స్వాధీనం : ఏసీపీ**

**రామచంద్రాపురం, అక్టోబర్ 26, ప్రభాతవార్త:** దారిన వెళ్తున్న వారి దృష్టి మరల్చి వారి వద్ద ఉన్న డబ్బులు, వస్తువులను దోపిడి చేసే వ్యక్తిని రామచంద్రాపురం పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. బుధవారం రామచంద్రాపురం సిఐ సంజయ్ కుమార్ తో కలిసి మియాపూర్ ఏసిపి కృష్ణ ప్రసాద్ వివరాలను వెల్లడించారు. సంగారెడ్డి జిల్లా, సైబరాబాద్ కమీషనరేట్ లోని రామచంద్రాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని బీహెచ్‌ఈఎల్‌లో దృష్టి మళ్ళించి దోపిడీలకు పాల్పడుతున్న తమిళనాడుకు చెందిన కుంచాల శ్యామ్ (45) అనే వ్యక్తిని పట్టుకోవటం జరిగిందన్నారు. గత కొద్ది కాలంగా సైబరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కూకట్‌పల్లి, రామచంద్రాపురం పరిధిలో ఇతనికి సంబంధించిన గ్యాంగ్‌తో కలిసి చేసిన పలు దోపిడి కేసులలో శ్యామ్ నిందితుడుగా ఉన్నాడని అన్నారు. అతని వద్ద నుండి రూ. 3 లక్షల 48 వేలు స్వాధీనం చేసుకుని, రిమాండ్‌కు తరలించినట్లు ఏసిపి పేర్కొన్నారు. సమావేశంలో ఎస్ఐలు శశికాంత్‌రెడ్డి, వెంకట్ పాల్గొన్నారు.

## జోడో యాత్రను విజయవంతం చేయాలి

**పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్**

**రామచంద్రాపురం, అక్టోబర్ 26, ప్రభాతవార్త:** జాతీ సమైక్యత కోసం రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టినట్లు పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. తెలంగాణలో కొనసాగుతున్న రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర వచ్చే నెల 2న పటాన్‌చెరు నియోజకవర్గానికి చేరనున్న సందర్భంగా బుధవారం రామచంద్రాపురం మండలం తెల్లాపూర్ మున్సిపాలిటీ నాయకులు, కార్యకర్తలతో తెల్లాపూర్ గ్రామంలోని రవీందర్‌రెడ్డి గార్డెన్స్‌లో మున్సిపాలిటీ అధ్యక్షుడు పర్స శ్యామ్‌రావు నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా కాట శ్రీనివాస్ గౌడ్ హాజరై, మాట్లాడుతూ జాతి సమైక్యతకు చిహ్నమైన భారత్‌ని ఒక్కతాటిపైకి తెచ్చి ఐక్యమత్యాన్ని చాటే లక్ష్యంతో రాహుల్ గాంధీ నడుంభిగించి భారత్ జోడో యాత్రను చేపట్టారని తెలిపారు. కాంగ్రెస్ ప్రజలను చైతన్యవంతులను చేసి జోడో యాత్ర చరిత్రలో నిలిచిపోయేలా విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధాశ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు పావనిరవీందర్, సరితశ్రీనివాస్‌రెడ్డి, రామ్‌సింగ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజు గౌడ్, సి ప్రభాకర్‌రెడ్డి, గాండ్ల శ్రీనివాస్, తూర్పు శ్రీనివాస్, ఎల్ రవీందర్, అరుణ్ గౌడ్, నావరి శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, వాజీద్, బాబు గౌడ్, గాండ్ల వినోద్‌కుమార్, నిర్మల, మాధవరెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు వినయ్ గౌడ్, మహేష్, సాయినాథ్‌రెడ్డి, రాజేష్, జధవా మహేష్, శ్రీనివాస్, గొల్ల సాయి, సుధాకర్,రాము, పండు, గాంధీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న కాట శ్రీనివాస్ గౌడ్



క్రీస్తు విజ్ఞాన మహాసభల్లో ఏసుక్రీస్తు సందేశం ఇస్తున్న విజయ్‌ప్రసాద్‌రెడ్డి

## కంగ్టి మండల కేంద్రంలో క్రీస్తు విజ్ఞాన మహాసభలు

**కంగ్టి, అక్టోబర్ 26, ప్రభాతవార్త:** కంగ్టి గ్రామంలోని బసవేశ్వర ఫంక్షన్‌హాల్‌లో క్రీస్తు విజ్ఞాన మహాసభల్లో ముఖ్యఅతిథిగా హాజరైన విజయ్‌ప్రసాద్‌రెడ్డి ఏసుక్రీస్తు సందేశాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు సువార్తను ప్రజలు అందరూ చదివి ఈ భూప్రపంచంలో ఏ దేవుడు పాపము చేయలేని దువుడు ఉన్నాడు అని తెలసుకోవాలన్నారు. బైబిల్ గ్రంథంలోని హెబ్రీ పత్రిక 4వ అధ్యాయము 14వ వచనములో రాయబడింది. ఆకాశమండలగుండా వెళ్లిన దేవుని కుమారుడైన యేసు అను గొప్ప ప్రధానయాజకుడు మనకు ఉన్నాడు గనుక మనము ఒప్పుకొనిన దానిని గట్టిగా చేపట్టుధము. యేసుక్రీస్తు దేవుడు పుట్టుకతోనే పరిశుద్ధాత్మతో జన్మించి ఏ పాపము చేయకుండా ఎలాంటి లోక ఆశలకు కామము, క్రోధము, కల్మషం లేకుండా నీతి, నిజాయితీ పరిశుద్ధతతో జీవించాడు. తన జీవితకాలంలో లేఖ అద్భుత కార్యాలు చేసి మరణించి లేచి తిరగి పరలోకానికి వెళ్లాడు. ప్రజలకు ఆయన నడుచుకున్నామార్గంలో మీరందరూ నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ బాబు పాస్టర్, కుమార్ రాజ్, నర్సిలు, యోహాన్, హన్మత్ బుమప్ప, మనోహర్, సంపత్ బాబు, భీమన్న, లక్ష్మణ్, దేవదాస్, ఆయా గ్రామాలకు చెందిన పాస్టర్‌లు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కురుమలు ఐక్యమత్యంతో అన్ని రంగాల్లో రాణించాలి

**షాబాద్, అక్టోబర్ 26, ప్రభాతవార్త**
కురుమలు ఐక్యమత్యంతో ఉండి అన్ని రంగాల్లో రాణించాలని కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సదానందం తెలిపారు. బుధవారం షాబాద్ మండల కేంద్రంలో ఎం.ఎస్ గార్డెన్‌లో కురుమల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కురుమలు ఐకమత్యంతో ఉంటూ సామాజిక, ఆర్థికంగా రాజకీయంగా అన్ని రంగాల్లో ఎదగాలన్నారు. రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరు కురుమల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కురుమలు అందరూ సంఘటితంగా ఉంటూ రాబోవు రోజుల్లో మరింత ముందుకు సాగాలన్నారు. ఈకార్యక్రమంలో బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ, కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు మల్లేష్, ప్రధాన కార్యదర్శి నర్సింలు, ఉపాధ్యక్షులు ప్రభాకర్, కోశాధికారి కృష్ణ, సర్పంచులు జయమ్మసుదర్శన్, శివకుమార్, నరేందర్, రాములు, సాయిలు, జంగయ్య, రాజు, చెన్నయ్య, సత్యనారాయణ, రాజు, గోపాల్, శ్రీశైలం, గోపాల్, జంగయ్య, మాణిక్యం, సుదర్శన్, లక్ష్మయ్య, శ్రీనివాస్, సత్తయ్య, పరమేష్, యాదయ్య, శంకర్, నర్సింలు, చిన్న య్య, రాములు,కిష్టయ్య, నర్సింలు, శ్రీనివాసులు, వెంకటస్వామి ఉన్నారు.

## హస్తం గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి సహకరించండి

**-మునుగోడు ప్రజలు కాంగ్రెస్ వైపే మొగ్గు : శ్రీనివాస్ రెడ్డి**

**నాగారం అక్టోబర్26,ప్రభాతవార్త :**
హస్తం గుర్తుకు ఓటువేసి అభివృద్ధికి సహకరించాలని గట్టుప్పల్ మండలం అంతంపేట గ్రామ ఇంచార్జీ ముప్పు శ్రీనివాస్ రెడ్డి ఓటరు మహాశయులను కోరారు. మునుగోడు ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి గెలుపుకు మద్దతుగా నాగారం నాయకులు ఇంటింటికి తిరిగి జోరుగా ప్రచారం చేశారు. మునుగోడు నియోజకవర్గం ప్రజలు కాంగ్రెస్ వైపే మొగ్గు చూపుతున్నారని తెలిపారు.నియోజకవర్గం ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి పట్టం కట్టబెడతారని ధీమా వ్యక్తం చేశారు.ప్రచారంలో దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామారావు,సంజీవరెడ్డి,సుదర్శన్ రెడ్డి,విశ్వనాథ యాదవ్, సత్యనారాయణ, ప్రశాంత్,విఘ్నేష్,సోమిరెడ్డి,గణేష్,తదితరులు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లిలో అయ్యప్ప సన్నిధిలో అన్నదానం

**శంకర్‌పల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త :**
శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని హైదరాబాద్ రోడ్డులో ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయంలో బుదవారం నుండి నవంబర్ 16వ తేది వరకు 21రోజులు అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ టీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు గురుస్వామి జూలకంటి పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు.

## సృష్టికి ఆధారం మహిళలే

**పటాన్‌చెరువు, అక్టోబరు 26, ప్రభాతవార్త:** సృష్టికి ఆధారమైన మహిళల పట్ల సానుకూలత దృక్పథాన్ని పెంపొందించే లక్ష్యంతో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో బుధవారం తవిషి-ధైర్యం అనే అంశంపై విమెన్ లీడర్ షిప్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళల పట్ల సానుకూల దృక్పథాన్ని పెంపొందించడంతో పాటు వారు ఈ తరానికి ఎలా స్ఫూరినిచ్చారనేది చాటి చెప్పే లక్ష్యంతో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లువిద్యార్థులు తెలియచేశారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాన్ని మూడు భాగాలుగా విభజించారు. సమకాలీన మహిళల సమస్యలను ప్రతిబింబించేలా శాస్త్రీయ నృత్యం, స్వీయ-ప్రేరణ, శరీర సానుకూలతను ప్రోత్సహించేలా పాటలు, చక్కటి వస్త్రధారణతో ర్యాంప్ వాక్‌తో సభికులకు సందేశాన్నిచ్చారు. కార్యక్రమంలో గీతం విశ్వవిద్యాలయం బాధ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాహనాల నుంచి బ్యాటరీలు మాయం



ట్రాక్టర్‌ల్లోని బ్యాటరీని కాజేసిన దృశ్యం

**జిన్నారం, అక్టోబరు 26, ప్రభాతవార్త:** ఖాళీగా నిలచిన వాహనాల నుంచి గుర్తు తెలియని దొంగలు చాకచక్యంగా బ్యాటరీలను దోచుకుపోతున్నారు. మండలంలోని గడ్డపోతారం గ్రామపంచాయితీ పరిధిలోని కిష్టాయపల్లి గ్రామంలో ఆగి ఉన్న వాటర్ ట్యాంకర్లు, ట్రాక్టర్ల నుంచి దొంగలు కారులో యదేశ్చగా చేరుకుని వాహనాల నుంచి బ్యాటరీలను దోచుకుపోతున్నారు. గ్రామంలో పోలీసుల పెట్రోలింగ్ కరువవడంతోనే దొంగలు నిర్భయంగా దోపిడికి పాల్పడుతున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నార. వాహనాల నుంచి బ్యాటరీలను తీసుకెళ్లిపోవడంతో వాహనాలను అక్కడి నుంచి తరలించే అవకాశం లేక వాహనల చోదకులు తీవ్ర ఇబ్బందులకు పాల్పడటంతో పాటు ఆర్థికంగా నష్టాలకు లోనవుతున్నారు. పోలీసులు ఇప్పటికైనా స్పందించి తరచూ పెట్రోలింగ్ నిర్వహిస్తే దొంగలు దొంగతనం చేసేందుకు సాహసించరని, పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు వినతి చేస్తున్నారు.

## వసంత్ విహార్ కాలనీ అధ్యక్షులుగా విష్ణువర్ధన్

**జహీరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** జహీరాబాద్ పట్టణంలోని వసంత్ విహార్ కాలనీ వెల్ఫేర్ కమిటిని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాలనీ అధ్యక్షులుగా రెండవ మారు జి విష్ణు వర్ధన్ ఏకగ్రీంగా ఎన్నుకున్నారు. కాలనీ గౌరవ అధ్యక్షులుగా డి విఠల్, ఉపాధ్యక్షులుగా మాతంశెట్టి నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా మహేందర్‌రెడ్డి, కార్యదర్శిగా విజయ్, కోశాధికారిగా కిషోర్ బాబు, ఉప కోశాధికారిగా జాకీర్ ఆహ్మద్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా నవీన్, సందీప్, రమేష్, సలహాదారులుగా అనంతరావు, మారుతి రాథోడ్, శ్రీకాంత్, రవి ప్రకాశ్, రాచన్నలు ఎన్నికయ్యారు. కాలనీ అభివృద్ధికి కార్యవర్గం సభ్యులతో కలసి తన వంతు కృషి చేస్తానని అధ్యక్షులు గౌనికాడి విష్ణువర్ధన్ కాలనీ ప్రజలకు హామి చేశారు.

## విద్యార్థులకు దుస్తులు పంపిణీ

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 26,(ప్రభాతవార్త):**
జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం ఎంఈఓ కిష్టారెడ్డి దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తున్నట్లు ఆయన పెర్కోన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువు తున్న విద్యార్థులు మంచి చదువులు చదివి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గూడ వెంకటస్వామి, ఎస్ఎంసీ చైర్మన్ అజ్మేరి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామస్వామి, ఉపాధ్యాయులు కరు ణాకర్‌రెడ్డి, శ్రీనివాసులు, నిర్మళ, ప్రసన్నలక్ష్మీ, స్వాతి, నాయకులు రాములు, జబ్బార్, తదితరులు పాల్గొన్నారు.

## గౌని కృష్ణయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం

**యాచారం, అక్టోబర్ 26 ప్రభాతవార్త**
మండల పరిధిలోని చింతపట్ల గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు గౌని కృష్ణయ్య ఇటీవల ఈత చెట్టు ఎక్కి కల్లు గీసే క్రమంలో చెట్టుపై నుండి జారి కింద పడిపోవడంతో కుడికాలు విరిగిపోయింది. వైద్య ఖర్చుల నిమిత్తం తక్షణ సహా యంగా రూ. 15 వేల చెక్కును టాడి కార్పోరేషన్ నుండి రంగారెడ్డి జిల్లా బిసి వెల్ఫేర్ అభివృద్ధి జూనియర్ అసిస్టెంట్ రవీందర్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బోయపల్లి సుధాకర్‌గౌడ్‌లు బుధవారం భాదిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పిరాటి వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షుడు ఒరుగంటి బాలరాజుగౌడ్, స్థానిక సొసైటీ అధ్యక్షులు, కార్యదర్శి మేకం జంగయ్య, మెకం యాదయ్య, మల్కిజ్‌గూడెం సొసైటీ అధ్యక్షులు సత్యనారాయణ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు. విషయం తెలియగానే వెంటనే స్పందించి సహకారం చేసిన కార్పోరేషన్ చైర్మన్, బిసి సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం, బిసి సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్, ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, కార్పోరేషన్ ఎండి ఉద య్ ప్రకాష్, కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ తరపున కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీగాయిత్రీమహాక్షేత్రంలో కార్తీకమాస పూజలు షురూ

**శామీర్‌పేట, అక్టోబరు 26, ప్రభాతవార్త**
తూంకుంటలోని శ్రీగాయిత్రీ మహాక్షేత్రంలో కార్తీక మాస పూజలు బుధ వారం నుంచి ప్రారంభమైనాయి. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ కేంద్రంలోని (తూంకుంట) శ్రీగాయిత్రీ మహాక్షేత్రంలో కార్తీక మాస మహోత్సవ ప్రత్యేక పూజలు నెల రోజుల పాటు జరుగనున్నాయి. ఆలయ వ్యవస్థాపకులు ఎస్‌విఎల్ఎన్ మూర్తి కార్తీక మాస పూజలు నిర్వహించటానికి సంకల్పించారు. లోకకల్యాణం కోసం ప్రస్తుత పరిస్థితి తుల్లో అందరి సంక్షేమం దృష్టిలో ఉంచుకుని ఉద్యోగ, వ్యాపార, ఆరో గ్య, ఆర్థిక అభివృద్ధి కోసం అత్యంత విశేష అనుభవం కలిగిన వేదపండి తులచే ప్రతి రోజు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, మహా మృత్యుంజయ, రుద్రహోమం, నక్షత్ర హోమం జరుపనున్నట్లు వివరిం చారు. 30రోజుల పాటు జరిగే ఈ కార్తీక మాసం సందర్భంగ భక్తుల అభిష్టసిద్ది కోసం జరిగే ప్రత్యేక పూజ, అభిషేకాలలో మీమీ గోత్రనామా లతో పూజలు జరిపించుకోవాలని ఆయన సూచించారు.

### మూడు అవతారాల్లో డారెన్ సామీని చూపుతున్న ఫన్

అత్యంత వేగవంతంగావృద్ధి చెందుతున్న స్పోర్ట్స్ ప్లాట్‌ఫామ్ ఫన్ 88 నూతన వినియోగదారులను ఆకర్షించడంతోపాటుగా క్రీడలకు సంబంధించి ఏకీకృత కేంద్రంగా మారాలనే లక్ష్యంలో భాగంగా ఫన్ 88 ఇప్పుడు భాగస్వామ్యాలు స్పాన్సర్‌షిప్‌లు, ప్రకటనలు, బ్రాండ్ క్యాంపెయిన్స్‌పై ఎక్కువగా ఆసక్తిచూపుతుంది. డారెన్ సామీతో తమ ప్రస్తుత భాగస్వామ్యాలను బలోపేతం చేసుకునే దిశగా భారత దేశపు అభిమాన స్పోర్ట్స్ ప్లాట్ ఫామ్ ఫన్88 తమ తాజా బ్రాండ్ ప్రచారాన్ని యుద్దాల నేవిడిజిటల్ ప్లేగ్రౌండ్‌లలో జరగాలి కానీ గ్రౌండ్‌లోకాదు అనే నేపథ్యంలో నిర్వహించింది. ఈ సందర్భంగా ఫన్ 88 అధికార ప్రతినిధి మాట్లాడుతూ భారతదేశం తమకు అత్యంత ముఖ్యమైన మార్కెట్ అన్నారు.